RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 57 పేజీలు - 08 శనివారం 24 జనవరి 2026

## సింగరేణి టెండర్లపై విచారణ జరపండి

**2014 నుంచి నేటి వరకు అన్నింటిపైనా విచారణ**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఎంపి చామల లేఖ**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి23:** సింగరేణిలో 2014 నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని టెండర్లపై సమగ్ర విచారణ జరిపించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో తలెత్తిన వివాదంపై తక్షణమే స్పందించి ఇద్దరు సభ్యులతో కూడిన బృందాన్ని విచారణకు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కేవలం నైనీ కోల్ బ్లాక్ టెండర్ రద్దు అంశానికే ఈ విచారణను పరిమితం చేయొద్దని కోరారు.

సింగరేణిలో గడిచిన పదేళ్లలో జరిగిన అన్ని టెండర్లు, అధికారిక పక్రియలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాను బలంగా నమ్ముతున్నానని పేర్కొన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో 2014వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు జరిగిన అన్నిటెండర్లు, కాంట్రాక్టులు, అధికారిక నిర్ణయాలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. కేసీఆర్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోపాటు, ప్రస్తుతం కొనసాగుతున్న టెండర్ పక్రియలను కూడా ఈ విచారణ పరిధిలోకి తీసుకురావాలని సూచించారు.

# వ్యవసాయం ఓ విజ్ఞానం

## జై కిసాన్‌కు తోడు..జై విజ్ఞాన్..జై అనుసంధాన్

### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపు

### సూర్యాపేటలో పలు కార్యక్రమాలకు హాజరు



**తొలి అక్షరం/సూర్యాపేట,జనవరి 23:** 'వ్యవసాయం ఒక విజ్ఞానమని' ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్ గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు.దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ని సందర్శించి లబ్దిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్‌నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మిగతా2లో...




## తిరువనంతపురం-చర్లపల్లి మధ్య అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం

**తొలి అక్షరం/తిరువనంతపురం:జనవరి 23 :** మూడు అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు ఓ ప్యాసింజర్ రైలును ఇవాళ ప్రధాని మోదీ ప్రారంభించారు. తిరువనంతపురంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఆ రైళ్లను స్టార్ట్ చేశారు. ఈ నేపథ్యంలో తిరువనంతపురం నుంచి చర్లపల్లి వరకు వచ్చే అమృత్ భారత్ రైలును కూడా ప్రారంభించారు. దీనితో పాటు నాగర్‌కోయిల్–మంగుళూరు, తిరువనంతపురం –తాంబరం మధ్య కొత్త అమృత్‌భారత్ రైళ్లు నడవనున్నాయి. త్రిసూరు నుంచి గురువాయూర్ మధ్య నడిచే ప్యాసింజర్ రైలును కూడా ప్రారంభించారు. ఈ రైళ్ల ద్వారా కేరళ, తమిళనాడు, కర్నాటక, తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి.చర్లపల్లి నుంచి అమృత్‌భారత్ రైలు ప్రతి మంగళవారం ఉదయం 7.15 నిమిషాలకు బయలుదేరుతుంది. ఆ రైలు బుధవారం మధ్యాహ్నం 12.45 నిమిషాలకు తిరువనంతపురం చేరుకుంటుంది. ఇక తిరువనంతపురం నుంచి ప్రతి బుధవారం సాయంత్రం 5.30 నిమిషాలకు రైలు బయలుదేరుతుంది. గురువారం రాత్రి 11.30 నిమిషాలకు ఆ రైలు చర్లపల్లి చేరుకుంటుంది.


## మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం

**● రూ.3 కోట్ల 70 లక్షల నిధుల విడుదల**

**● కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో మంజూరు**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 23 :** ఎట్టకేలకు మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయాన్ని అందించింది. కేంద్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసింది. గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులను విడుదల చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిధులు మంజూరు చేశాయి. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తుండటంతో.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 'గిరిజన సర్క్యూట్' పథకం కింద ఇప్పటికే మేడారం పరిసర మిగతా2లో...



## టీవీ సీరియల్‌లా సాగుతున్న సిట్ విచారణ

**ఫోన్ ట్యాపింగ్ దొంగలను పట్టుకోని ప్రభుత్వం**


**కెసిఆర్ కుటుంబం ఎందరి జీవితాలనో నాశనం చేసింది**

**కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణలు**

**తొలి అక్షరం/కరీంనగర్,జనవరి 23:** ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ సీరియల్‌లా కొనసాగుతోందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. దొంగే దొంగ అన్నట్లు కేటీఆర్ వ్యవహారం ఉందన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడు తోందని విమర్శించారు. కేటీఆర్ సిరిసిల్ల మిగతా2లో...

## తెలుగు మాట్లాడితేనే ఉద్యోగం నిబంధన రావాలి

**మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు**




**తొలి అక్షరం/గుంటూరు,జనవరి 23 :** తెలుగులో మాట్లాడితేనే ప్రభుత్వ ఉద్యోగం అనే ఉత్తర్వులు తీసుకురావాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. అప్పుడే అందరూ మాతృభాషను గౌరవిస్తారని చెప్పారు. ప్రభుత్వం విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నారు. శుక్రవారం మంగళగిరిలో పర్యటించిన ఆయన.. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్‌తో కలిసి ఎన్నారై ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను ప్రారంభించారు. మిగతా2లో...

## కల్తీ నెయ్యి కేసులో సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు

**మొత్తం 36మంది నిందితుల పేర్లు నమోదు**

**నిందితుల్లో 12మంది టిటిడి ఉద్యోగులు**




## చట్టప్రకారమే ట్యాపింగ్ విచారణ

- ఆధారాలు, రికార్డుల ఆధారంగా కెటిఆర్ విచారణ
- సిట్ చీఫ్ సజ్జనార్ వెల్లడి




## ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్

**సృజన్ బాగోతంతో సిట్ నోటీసులు**

**రెండేళ్లయినా లీకుల వ్యవహారమేనా**

**కోల్ స్కామ్‌తో కాంగ్రెస్ పతనం ఖాయం**


**మీడియా సమావేశంలో హరీష్ రావు విమర్శలు**




## సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చా...

**లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు**

**లీకులను ఎవ్వరూ నమ్మకండన్న కెటిఆర్**



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 23 :** లీకులను ఎవ రూ నమ్మొద్దు..ఇది లీకు వీరుల ప్రభుత్వమని కెటిఆర్ ఎద్దేవా చేశారు.లీకులపై ఆధారపడి ప్రభుత్వం నడిపిస్తు న్నారని సెటైర్లు గుప్పించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల మిగతా2లో...

# వ్యవసాయం ఓ విజ్ఞానం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమని అన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. 'వ్యవసాయం ఒక విజ్ఞానమని', ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు. గంగ ,యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ ను అందజేశారు. అంతేకాక స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరుల ను పెంపొందించేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85శాతం మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. కృష్ణ ,గోదావరి జిల్లాలో ఒక చుక్క నీటిని కూడా వదులుకోమని, కృష్ణ,గోదావరి జలాల హక్కులు కాపాడుకునేందుకు ఏ పోరాటైనకైనా సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హుజూర్నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యమన్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 150 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల, 50 కోట్ల రూపాయలతో కోదాడ సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషమని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఐటీ ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుందని, సాఫ్ట్ వెర్, ఐటి సెక్టార్ ల నుండి వచ్చి వ్యవసాయ రంగంలో పనిచేసే రోజులు వస్తాయని అన్నారు. తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రం గా మారిందని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి జిల్లాలలో వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతులు దేశంలోనే ముందున్నారని, అలాగే ఇతర పంటల విషయంలో సైతం రాష్ట్ర రైతులు ముందు నిలుస్తున్నారని, ప్రత్యేకించి ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పామాయిల్ పంటలో దేశంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం 10 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగు చేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ జానయ్య, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడారు. మ్మెల్సీ శంకర్ నాయక్ వందన సమర్పణ చేయగా, పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూర్ జయవేర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# టీవీ సీరియల్‌లా సాగుతున్న సిట్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రంగా అక్రమంగా ఫోన్లు ట్యాప్ చేయించారు. ఆయన చేసిన దారుణాలతో కొన్ని కుటుంబాలు మునిగాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి అరెస్టులు జరగవు. కేసీఆర్ కుటుంబసభ్యులను అరెస్ట్ చేసే ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదని తేలిపోయింద న్నారు. దేశభద్రత కోసం జరిగే ట్యాపింగ్‌కు..తెలంగాణలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధమే లేదు. మావోయిస్టుల పేరుతో హీరోయిన్లు, వ్యాపారులు, రాజకీయ నేతలు, జడ్జీల ఫోన్లు ట్యాప్ చేశారు. సిట్‌లో మంచి అధికారులు ఉన్నారు.. కానీ ప్రభుత్వం వారికి స్వేచ్ఛను ఇవ్వడం లేదన్నారు. ఈ కేసులో ఒక్క రాజకీయ నేతనైనా అరెస్ట్ చేశారా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే కేసీఆర్ కుటుంబ సభ్యులపై చర్యలు చేపట్టేవాళ్లం. తప్పు చేసిన నేతలు, అధికారులను అరెస్ట్ చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో చాలా మంది పారాశ్రామిక వేత్తలను బెదిరించి కోట్లు వసూలు చేశారని ఆరోపించారు. సినిమా హీరోయిన్ల ఫోన్లను ట్యాప్ చేసి లాభపడ్డారని ఆరోపించారు. స్వయంగా తన ఫోన్ ట్యాప్ అయిందని సీఎం,పలువురు మంత్రులే చెప్పారన్నారు.. జడ్జిల ఫోన్లు, ప్రతిపక్ష నేతల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారని బండి సంజయ్ చెప్పారు. కేసీఆర్ కుటుంబమే ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిందన్నారు బండి సంజయ్. ఎలక్టోర్ బాండ్ల పేరుతో బీఆర్ఎస్ కోట్లు వసూలు చేసిందన్నారు. ఎంత మంది ఆస్తులను జప్తు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ పోలీస్ అధికారి ప్రభాకర్ రావును కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఇంత హడావుడి చేస్తున్న సిట్ ఏం సాధించిందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఒక్క రాజకీయ నేతను అరెస్ట్ చేయలేదన్నారు. కాంగ్రెస్ కొండను తవ్వి ఎలుకను పట్టుకోలేకపోతుందన్నారు. ఫోన్ ట్యాపింగ్ తో వేల కోట్ల రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. సిట్ విచారణ పేరుతో ప్రభుత్వం టైం పాస్ చేస్తుందన్నారు బండి సంజయ్ . స్వయంగా కేసీఆర్ కూతురే ఫోన్ ట్యాప్ అయిందని చెప్పిందన్నారు. కేసీఆర్ భయానికి యాచకులు కూడా వాట్సప్ కాల్స్ మాట్లాడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఫోన్ ట్యాపింగ్ పై కంప్లైంట్ చేశానని బండి సంజయ్. తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటు చేసిన సిట్ లో ఆఫీసర్లు నిజాయితీ పరులని.. వారికి స్వేచ్ఛనివ్వాలన్నారు బండి సంజయ్. అవినీతి ఆరోపణలను డైవర్ట్ చేయడానికి హడావిడి చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్ సర్కార్ కు లేదన్నారు బండి సంజయ్. ఏఐసీసీ ఆఫీస్ కు ..ఫాంహౌస్ కు డీల్ కుదరడం లేదని అందుకే కేసును సాగదీస్తున్నారని చెప్పారు. అన్ని ఆధారాలుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తప్పు చేసిన పోలీసులు, అధికారులపై చర్యలు తీసుకుంటేనే ప్రజలకు నమ్మకం కల్గుతుందన్నారు బండి సంజయ్.

# చట్టప్రకారమే ట్యాపింగ్ విచారణ

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 23 :**

మాజీ మంత్రి కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు శుక్రవారం హాజరైన అనంతరం సిట్ చీఫ్ సజ్జనార్ స్పందించారు. ఆధారాలు, రికార్డులు ముందుంచి కేటీఆర్‌ను విచారణ జరిపామని స్పష్టం చేశారు. సాక్ష్యులను ప్రభావితం చేయొద్దని చెప్పామని తెలిపారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని చెప్పామని ప్రస్తావించారు. కేటీఆర్‌ను ఒంటరిగానే విచారించామని సజ్జనార్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేవలం భద్రతా కారణాల దృష్ట్యా మాత్రమే జరిగిందని వివరించారు. ఇందులో ఎలాంటి చట్టవ్యతిరేకత లేదని కొన్ని మీడియా వర్గాలు, వ్యక్తులు నిరాధారమైన, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించారు. దర్యాప్తు సంస్థకు ఇలాంటి తప్పుడు కథనాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ దర్యాప్తు పూర్తిగా చట్టప్రకారం, నిష్పక్షపాతంగా, వృత్తిపరమైన ప్రమాణాలతో జరుగుతోందనిపేర్కొన్నారు. రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, ప్రముఖులతో సహా వేలాది మంది పౌరుల ఫోన్లను అనధికారికంగా, చట్టవిరుద్ధంగా ఇంటర్‌సెప్షన్ (ట్యాపింగ్), నిఘా పెట్టారనే ఆరోపణలపై తాము విచారణ చేస్తున్నామని సజ్జనార్ స్పష్టం చేశారు.

# ప్రయాణం కన్నా..ప్రాణం ముఖ్యం

**కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకోవాలి**

**జాగ్రత్తగా వాహనాలు నడపాలి**

**సైబరాబాద్ సిపి ఆధ్వర్యంలో హెల్మెట్లు పంపిణీ**

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 23 :** మానవ ప్రాణం అమూల్యమైనదని, ప్రతీఒక్కరూ తమ ప్రాణాలతో పాటు తమపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ అన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు కూకట్ పల్లి రంగధాముని/ ఐడీఎల్ చెరువు వద్ద సైబరాబాద్ సీపీ సిబ్బందితో కలిసి హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులను సీపీ అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. 'స్టార్ట్ ఎర్లీ ? గో స్లోలీ రీచ్ సేఫ్లీ' అనే నినాదాన్ని అందరూ ఆచరించాలన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు అనేక కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని ఈ ప్రమాదాలు తగ్గించడమే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో.. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతీఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు.



సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో జనవరి 13 నుంచి 23 వరకూ 'అరైవ్ అలైవ్' కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాలను వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గేటెడ్ కమ్యూనిటీలు, ఇతర ప్రాంతాల్లో ప్రజలందరినీ భాగస్వాములుగా చేసుకుంటూ నిర్వహించారు. సాధారణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కొండపూర్ ఆర్టీఓ ఆఫీసులో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజారావు భూపాల్, మాట్లాడుతూ.. మానవ తప్పిదాల వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం, వేగ పరిమితులు పాటించడం వంటి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. బాలానగర్‌లో హెచ్ఏఎల్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన 'అరైవ్ అలైవ్'లో భాగంగా కూకట్ పల్లి డీసీపీ రితీరాజ్, ఐపీఎస్., మాట్లాడుతూ.. మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్య చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరాలన్నదే' మా లక్ష్యమన్నారు. మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ముఖ్య ఉద్దేశమన్నారు. ఓవర్ స్పీడింగ్ ప్రమాదకరమన్నారు. 20 కిలోమీటర్ల స్పీడ్ లిమిట్ ఉన్న దగ్గర 40 కిలోమీటర్ల స్పీడ్, 40 ఉన్న చోట 60 కిలోమీటర్ల వేగం, 100 కిలోమీటర్ల స్పీడ్ వెళ్లడం ప్రమాదాలకు కారణమన్నారు. కూకట్పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా విలేకరుల సమావేశంలో ట్రాఫిక్ డీసీపీ ఎ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు మన కోసమే ఉన్నాయని, రోడ్డుపైకి వచ్చాక కుటుంబాన్ని గుర్తు చేసుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలన్నారు. అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా కాలేజీలు, ఆటో ట్యాక్సీ డ్రైవర్లకు, ప్రజలకు కూడళ్ల వద్ద ట్రాఫిక్ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

# మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద గతంలో సుమారు రూ.80 కోట్ల వ్యయంతో ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు కల్పించారు. రోడ్లు, వసతి సౌకర్యాలు, పర్యాటక సమాచార కేంద్రాలు, ఇతర సదుపాయాలు కల్పించడంతో ఈ ప్రాంతాలకు పర్యాటక ఆకర్షణ మరింత పెరిగింది. సమ్మక్క – సారలమ్మల జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి జాతరతో భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం నిరంతరంగా సహకారం అందించడం గిరిజన సంస్కృతి పరిరక్షణకు తోడ్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా పొందిన రామప్ప దేవాలయం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.140 కోట్లను వెచ్చిస్తోంది. రామప్ప ఆలయం, మేడారం జాతర, పరిసర అటవీ ప్రాంతాలు అన్నింటినీ కలిపి తెలంగాణ గిరిజన, ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రత్యేక గుర్తింపునిచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అమ్మవార్లకు బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు మేడారం జాతరకు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో భక్తుల రవాణా సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే శాఖ జాతర జరిగే నాలుగు రోజుల పాటు 30 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ రైళ్ల ద్వారా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి భక్తులు సులభంగా మేడారం చేరుకునేలా ఏర్పాటు చేశారు.

# తెలుగు మాట్లాడితేనే ఉద్యోగం నిబంధన రావాలి

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం నూతన భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. తెలుగు భాష కోసం కృషి చేసిన వారిని కొనియాడారు.రామోజీరావు ఈనాడు పత్రిక ద్వారా తెలుగు భాష కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. అందుకోసం ఆయన రెండు నిఘంటువులను రూపొందించినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో సాంకేతిక విద్యను మాతృభాషలో అందిస్తారని చెప్పారు. అంతేకాదు వైద్యులు రోగులతో ఆప్యాయంగా మాట్లాడాలన్నారు. వారికి సమయం కేటాయించి అవసరమైతేనే స్కానింగ్, ఇతర పరీక్షలు చేయాలని సూచించారు. తన తల్లి కోరిక మేరకు తాను న్యాయవాది అయినట్లు ఈ సందర్భంగా చెప్పారు. పీపీపీ విధానంలో ఎలాంటి తప్పులు లేవని,. ఇది చాలా మంచి పద్ధతి అని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. ఇందులో ఎలాంటి లోపాలు లేవన్నారు. ప్రైవేటు వైద్య కళాశాలలు వస్తేనే ఎక్కువ మంది వైద్యులు అందుబాటులోకి వస్తారని చెప్పారు.

# సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చా...

(మొదటి పేజీ తరువాయి)

తారక రామారావును సిట్ అధికారులు శుక్రవారం విచారణ జరిపారు. ఈ కేసులో కేటీఆర్‌ను అధికారులు పలు ప్రశ్నలు అడిగారు. కేటీఆర్‌ను సుమారుగా 7 గంటలకు పైగా ప్రశ్నించారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్న తర్వాత మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని తెలిపారు. ప్రజల దృష్టి మరల్చే ందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలి టిక్స్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శిం చారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. లీకులతో తమకు సంబం ధం లేదని అధికారులు చెబుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ప్రస్తావించారు. కొంతమంది హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి.. బెదిరించామని బయట ప్రచారం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది వాస్తవమా? కాదా? అని సిట్‌ను తాను అడిగానని తెలిపారు. ఆ వార్తలు అవాస్తవమని అధికా రులు చెప్పారని స్పష్టం చేశారు. అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై చర్యలేవీ అని తాను ప్రశ్నిం చానని అన్నారు. ఇప్పుడు తమ ఫోన్లు ట్యాప్ కావటం లేదా అని అధికారులను నిలదీశానని తెలిపా రు. తన ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారని విమర్శించారు. అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగి వేధించారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో వేధించడం తప్ప.. వీళ్లు చేసేదేమీ లేదని ఎద్దేవా చేశారు. సింగరేణి టెండర్లలో దొంగలు దొరికారని ఆరోపణలు చేశారు.పారిశ్రామికవేత్తకు గన్ పెడితే సిట్ ఎందుకు వేయరు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన మంత్రుల, సన్నిహితుల దోపిడీపై సిట్ వేయరా,,? అని నిలదీశారు. న్యాయం, ధర్మం అందరికీ ఒకేలా ఉండాలని చెప్పుకొచ్చారు. సెలక్టివ్‌గా లీకులు ఇచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబ ట్టారు. తనను ఎవరితోనూ కలిపి అధికారులు విచారించలేదని చెప్పుకొచ్చారు. తాను తప్ప మరే రావు లేరని తెలిపారు. తనను విచారణకు మళ్లీ పిలుస్తామని అధికారులు అన్నారని... బాధ్యత గల ప్రతిపక్షంగా ఏ విచారణకైనా సహకరిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 23 :** సీఎం రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు శు క్రవారం మీడియాతో మాట్లాడారు. నాడు కోల్ స్కాం యూపీఏ ప్రభుత్వ పతనానికి కారణమైందని ప్రస్తావించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కోల్ స్కాం నాందిగా మారిందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి బామ్మర్ధి బాగోతం బయటపెట్టినందుకే నోటీసులు పంపించారని చెప్పుకొచ్చారు. కోల్ స్కాంపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉడత బెదిరింపులకు భయపడేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు.

# కల్తీ నెయ్యి కేసులో సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు

**తొలి అక్షరం/అమరావతి,జనవరి 23:** తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డూ తయారీలో ఉపయోగించిన కల్తీ నెయ్యి కేసులో సీబీఐ ఆధ్వర్యంలోని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్తుది ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ఈ కేసులో 2019 నుంచి 2024 వరకు జరిగిన అవినీతి, కల్తీపై దర్యాప్తు చేపట్టిన సిట్.. మొత్తం 36 మందిని నిందితులుగా చేర్చింది. వీరిలో 12 మంది తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఉద్యోగులూ ఉన్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న కూడా ఉన్నారు. ఇంకా 11 మంది టీటీడీ ఉద్యోగులను నిందితులుగా చేర్చడానికి టీటీడీ ఉన్నతాధికారులు అనుమతి ఇచ్చారు. ఎవరెవరికి ఎంత కమీషన్లు వెళ్లాయనే సమాచారంతో పాటు లావాదేవీల వివరాలనూ సిట్ సేకరించినట్టు తెలుస్తోంది. నిబంధనలు మార్చడం వెనుక ఎవరున్నారనే అంశాలపైనా ఛార్జ్‌షీట్‌లో సిట్ పేర్కొన్నట్టు సమాచారం.దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం.. 2019 నుంచి 2024 వరకు లడ్డూ తయారీకి రూ.235 కోట్ల విలువైన 60 లక్షల కిలోల కల్తీ నెయ్యిని ఉపయోగించారని సిట్.. నిగ్గు తేల్చినట్టు ప్రచారం జరుగుతోంది. నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ తమిళనాడులోని ఏఆర్ డెయిరీకి ఇచ్చినప్పటికీ, సబ్ కాంట్రాక్ట్ తీసుకున్న ఉత్తరాఖండ్‌కు చెందిన భోలేబాబా డెయిరీ కీలక పాత్ర పోషించిందని సిట్ తన దర్యాప్తులో వెల్లడించింది. భోలేబాబా డెయిరీ యజమానులు కీలక సూత్రధారులుగా వ్యవహరించినట్టు సిట్ నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం.భోలేబాబా డెయిరీలో అసలు పాలు, నెయ్యి ఉత్పత్తి లేకపోయినా.. టీటీడీ అధికారులు నెయ్యి నాణ్యత బాగుందని నివేదికలు ఇచ్చారని.. తిరుమలకు వచ్చిన ట్యాంకర్లలో నెయ్యి నాణ్యతను సరిగా పరీక్షించలేదని సిట్ తేల్చింది. ఫలితంగా శ్రీవారి ప్రసాదం లడ్డూ నాణ్యత దెబ్బతిన్నదని.. అప్పట్లో భక్తులు దీనిపై ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని సిట్ పేర్కొంది.

## దినేష్ ఫ్యామిలీ గార్డెన్ దాబా ఆహార భద్రత అధికారులు దాడులు నిర్వహించారు

- సమాచార హక్కు చట్టం 2005 యాక్టివిస్ట్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సమాచారం మేరకు తనిఖీలు
- ఆహార భద్రత అధికారులు షోకాజ్ నోటీసు ఇవ్వడం జరిగింది
- సమాచారం ఇచ్చిన క్షణాల్లోనే స్పందించినందుకు అహారభద్రత అధికారులకు కృతజ్ఞతలు





**తొలి అక్షరం/ఏన్కూర్ జనవరి 24:** ఖమ్మం జిల్లా రఘునాధపాలెం దినేష్ ఫ్యామిలీ గార్డెన్ దాబా యాజమాన్యం వచ్చే కస్టమర్లతో దురుసుగా ప్రవర్తించడం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బిల్లుల విషయంలో చిన్న తెల్ల పేపర్ పై బిల్లు ఇవ్వడం ఈ బిల్లు ఏమిటి ఆన్లైన్ బిల్లు ఇవ్వమని అడగగా ఇవ్వకపోవడంతో పాటు నువ్వు ఎవరితో చెప్పుకున్నా నాకు ఏమీ కాదు అని దురుసుగా మాట్లాడడంతో ఖమ్మం జిల్లా ఆహార భద్రత అధికారులకు సమాచారం హక్కు చట్టం 2005 ఆక్టివిస్ట్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భావుసింగ్ నాయక్ సమాచారం ఇచ్చిన క్షణాల్లోనే రెస్టారెంట్ దాబాను తనిఖీ చేసి ఫ్రిడ్జ్ లో నిల్వ ఉంచిన చికెన్ ఆహార పదార్థాలను గుర్తించి నిబంధనల ప్రకారం కాకుండా ఇష్టానుసారంగా రెస్టారెంట్ ను నడుపుతున్న యాజమాన్యాన్ని హెచ్చరించి రెస్టారెంట్లో ఉన్నటువంటి ఆహార పదార్థాలను ల్యాబ్ కు పంపించడం జరిగింది అపరిశుభ్రంగా నిబంధనలకు వ్యతిరేకంగా రెస్టారెంట్లను నడుపుతున్నందుకు ఆహార భద్రత అధికారులు షోకాస్ నోటీసు జారీ చేయడం జరిగింది ప్రజల ఆరోగ్య భద్రత దృశ్య హోటల్లో పరిశుభ్రత పాటించాలని తాజా ఆహారాన్ని మాత్రమే విక్రయించాలని అధికారులు హెచ్చరించారు

## మంత్రుల రాక దృష్ట్యా జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు.. జిల్లా ఎస్పీ వైద్యులు శబరిష్



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జనవరి 23:** నేడు జిల్లాకు మంత్రులు రానున్న దృష్ట్యా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ వైద్యులు శబరిష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు జిల్లాలోని కేసముద్రం పురపాలక సంఘ పరిధిలో ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ధనసరి సీతక్క, వాకిటి శ్రీహరి పాల్గొననున్న పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనల నేపథ్యంలో ఎస్పి వైద్యులు శబరిష్ కేసముద్రం పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్పీ డా. శబరీష్ హెలిప్యాడ్ స్థలం, సమావేశ వేదిక, వీఐపీ రూట్ మ్యాప్, పార్కింగ్ ప్రదేశాలు, ప్రజల రాకపోకల నియంత్రణ ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బందితో భద్రతా ఏర్పాట్లపై వీఐపీల రాకపోకలు, ప్రజల భద్రత దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

## పేదింటి ఆడబిడ్డలకు వరప్రదాయిని కళ్యాణ లక్ష్మి పథకం

- ఆర్థిక భారంలో ఉన్న సంక్షేమ పథకాల అమలులో జాప్యం లేదు
- ప్రజా ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు మేలు
- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 23:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం పరిధిలోని నెక్కొండ మండలానికి చెందిన ప్రజా ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో సిటిజెన్ క్లబ్ లో 7 మండలానికి సంబంధించిన 305 మంది లబ్ధిదారులకు రూ. 3 కోట్ల 5 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మీ ,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని తెలిపారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా అర్హులు ఎటువంటి దళారులకు నమ్మవద్దని తెలిపారు. పెళ్లి చేసిన ఇంటికి ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వ నిర్ణయమని చెప్పారు . ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ హరిబాబు,నెక్కొండమండల అధ్యక్షులు బక్కి అశోక్ నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ నర్సంపేట ఆర్డీవో ఉమారాణి,నెక్కొండ తహసీల్దార్ వేముల రాజ్ కుమార్, అలంకానిపేట సర్పంచ్ రాంపెల్లి నిరోషా -శ్రవణ్ గౌడ్, మడిపల్లి సర్పంచ్ వినోద్ లోక్ నాయక్, గట్ల వరుణ్, ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## 60 ఏళ్లు నిండిన ప్రతి సీనియర్ సిటిజన్‌కు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలి

- ప్రతి గ్రామంలో వైకుంఠధామం మాదిరి వైకుంఠ గృహం నిర్మించాలి
- బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**తొలి అక్షరం మిర్యాలగూడ/ జనవరి 23:** 60 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు శుక్రవారం నాడు ఆయన నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడలో బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.... 60 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్స్ కు ఎలాంటి ఆర్థిక వనరులు ఉండవని పైగా వారు ఆ వయసులో పుణ్య తీర్థాలు దర్శించుకోవాలనే కోరిక ఉంటుందని కానీ ఆర్థిక భారం వల్ల వారికి ఆ కోరిక తీరకుండానే మిగిలిపోతుంది అని సుదూర ప్రాంతంలో ఉన్న తమ సంతానం దగ్గరికి వెళ్లాలన్నా ఆర్థిక పరిస్థితులుసహకరించకపోవడంతో అనేక అవస్థలు పడుతున్నారని వారి ఆవేదనను అర్థం చేసుకొని రాష్ట్రవ్యాపితంగా ఉన్న 60 సంవత్సరాల వయస్సు ఉన్న వృద్ధులందరికీ ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలని ఇందుకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాల్సిన అవసరం కూడా లేదని ఇప్పుడు స్కూలు పిల్లలకు పాత్రికేయులకు మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించినట్లే వారికి కూడా బస్సు సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని త్వరలో తమిళనాడులో జరిగే ఎన్నికల్లో పురుషులు కూడా ఉచిత బస్సు సౌకర్యం కలిగిస్తామని ఒక రాజకీయ పార్టీ ప్రకటించిందని ఇప్పటికే ప్రపంచంలో కొన్ని దేశాల్లో అందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించే దేశాలు ఉన్నాయన్న విషయాన్ని పాలకులు గమనించాలని ఆయన కోరారు అలాగే సొంత ఇల్లు లేక మరణించిన వారి పార్థివ దేహాలను ఎక్కడ ఉంచాలో తెలియక అవస్థలు పడుతున్నారని అందువల్ల ప్రతి గ్రామంలో వైకుంఠ ధామం అలాగే వైకుంఠ గృహాలను కూడా ప్రభుత్వం నిర్మించాలని ఇల్లు లేని వారికి ఆ ఇంట్లో పార్థివ దేహాలను ఉంచేందుకు కర్మకాండలను నిర్వహించుకునేందుకు అనువుగా అన్ని సౌకర్యాలతో ప్రతి గ్రామంలో వైకుంఠధామం మాదిరిగా వైకుంఠ గృహం నిర్మించాలని ఆయన సూచన చేశారు ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ జాడీ రాజు ఉన్నారు

## సుమతి రెడ్డిలో ఈ నెల 26, 27 తేదీలలో శ్రీధమ్-2026

**విద్యార్థుల ప్రతిభను వెలికితీసే ఒక అద్భుత వేదిక - ప్రిన్సిపాల్ డా రాజశ్రీ రెడ్డి**




**తొలి అక్షరం/హన్మకొండ :జనవరి 23:** అనంతసాగర్ లోని సుమతి రెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతియేటా నిర్వహించే సాంస్కృతిక ఉత్సవం శ్రీధమ్ (2ఖ26) ఈ నెల 26 మరియు 27 తేదీలలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా రాజశ్రీ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ డా. ఝాన్సీరాణి,జె. వేదిక లు సంయుక్తంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ శ్రీధమ్ విద్యార్థులు ప్రతిభను వెలికితీసే ఒక అద్భుత వేదిక అని,సంగీతం, నృత్యం,సాహిత్యం, నాటకం, ఫ్యాషన్ వంటి విభాగాల్లో యువత తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ ఉత్సవం స్ఫూర్తిదాయక అవకాశంగా నిలుస్తుందని,విద్యార్థుల్లో సృజనాత్మకత,నాయకత్వ లక్షణాలు సాంస్కృతిక అవగాహన పెంపొందించడమే ఈ ఉత్సవ ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఉత్సవంలో మొదటిరోజు సాంప్రదాయ దినోత్సవం జరుపుతారు. ఇందులో విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలంకరణతో పాల్గొని పాటలు,నృత్యాలు,ఫ్యాషన్,వంటి పోటీల్లో పాల్గొంటారని రెండవ రోజు సాయంత్రం నృత్య ప్రదర్శనలతో పాటు సెలబ్రిటీ సింగర్ కాశ్యప్ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. రెండవ రోజు ప్రముఖ గాయకుడు కశ్యప్ తన అద్భుతమైన గాన ప్రతిభతో ప్రేక్షకులను ఉర్రుతలూగించనున్నారు. ఆయనతో కలిసి ప్రఖ్యాత లైవ్ మ్యూజిక్ గ్రూప్ బ్యాండ్ ఆరుహి వేదికపై సందడి చేయనున్నారు. ఈ కలయిక సంగీత అభిమానులకు ఒక అపూర్వ అనుభవం అందించనుంది. సింగర్ పాటలు,మెలోడీ నెంబర్స్,ఎనర్జిటిక్ బిట్స్ తో కూడిన లైవ్ పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులను మంత్రముగ్ధులని చేయనుంది. ఆరోహి బ్యాండ్ వారు లైవ్ పెర్ఫార్మెన్స్ రిథమ్,స్టేజ్ ప్రెజన్స్ ఈ కార్యక్రమానికి మరింత ఊపును ఇవ్వనుందని ఈ లైవ్ మ్యూజికల్ నైట్ ద్వారా విద్యార్థులు ఒత్తి సినిమరచి ఉత్సాహంలో ఆనందంతో సంగీతాన్ని ఆస్వాదించే అవకాశం పొందనున్నారని తెలిపారు. ఇది కేవలం ఒక ప్రదర్శన మాత్రమే కాకుండా యువతను ఏకం చేసే ఒక ఒక సంగీతాత్మకంగా నిలువ నుంది. యువత ఉత్సాహం, సంగీతం సందడి, రంగుల వేదిక,ఇవన్నీ కలిసి ఒక అద్భుత దృశ్యాన్ని అందించనున్నాయని నిర్వాహకులు తెలిపారు. ప్రిన్సిపాల్ డా.రాజశ్రీ రెడ్డి తో పాటు కన్వీనర్లు ఝాన్సీరాణి,వేదిక,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్,వేణు గోపాలస్వామి, స్టూడెంట్ కన్వీనర్లు సరయు,అర్చన,రక్షిత, సిరి,తన్మయి,అక్షయా రెడ్డి,కే. శ్రీజ పాల్గొన్నారు.

## మారం ప్రసాద్‌కు సీఎం సహాయక నిధి కాఫీని అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తొలి అక్షరం/హన్మకొండ :జనవరి 23:** వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు అనారోగ్య సమస్యతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మారం ప్రసాద్ కు సీఎం సహాయక నిధి ౹ూజ కాపీని అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. హన్మకొండ లోని ఓ ప్రయివేట్ హాస్పిటల్ లో గత కొద్ది రోజుల నుండి అనారోగ్య సమస్యతో బాధపడుతూ చికిత్స పొందుతున్న కొత్తపెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మారం ప్రసాద్ ని కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మనోధైర్యాన్ని కలగజేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు... నిరుపేద ప్రజలకు అందించే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయక నిధి రూ.95000 (95 వేల రూపాయలు)LOC కాఫీని అందజేసిన 44 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల సదానందం,సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొందుగుల సతీష్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు నాగపురి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**తొలి అక్షరం/మేడిపల్లి/జనవరి 23:** మేడిపల్లి మండలంలోని పీర్జాది గూడా, బోడుప్పల్ ప్రాంతాల్లో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు ఉప్పల్ లోని శ్రీ వివేకానంద విద్యాపీఠ్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. భాగంగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతొ కలిసి చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.వసంత పంచమి (సరస్వతీ జయంతి) నాడు అక్షరాభ్యాసం చేయడం పిల్లల విద్యారంభానికి అత్యంత శుభప్రదముగా భావిస్తారని ఉపాధ్యాయులు తెలిపారు.

## వేంను కలిసిన దళిత జర్నలిస్ట్ నాయకులు



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జనవరి 23:** రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కటుకూరి ప్రసాద్, నాయకులు సిరిపంగి నాగేశ్వరరావు లు కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని గచ్చిబౌలి లోగల వేం నరేందర్ రెడ్డి గృహంలో దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు డాక్టర్ భూక్య ఉమా మురళి నాయక్,మహబూబాబాద్ శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ లకు శుభాకాంక్షలు తెలిపారు.

## కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 23:** షాద్ నగర్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీ లోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల ఆవరణలో నేడు ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా తల్లిదండ్రులు తమ పిల్లలకుమాఘశుద్ధ పంచమి చదువుల తల్లి సరస్వతీ దేవి పుట్టినరోజు సందర్భంగా పాఠశాల ఆవరణలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించుకుని తమ పిల్లలను పాఠశాలలో చేర్పించారు. ఇందులో.భాగంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మాఘపంచమినాడు శ్రీపంచమి పేరిట ఆరాధిస్తారు. సర్వవిద్యలకూ ఆధారం వాగ్దేవే కనుక చిన్నపెద్ద తేడాల్లేకుండా పుస్తకాలు, కలాలు అమ్మవారి దగ్గర పెట్టి ఈ రోజున ఆరాధిస్తారు. ఈ శ్రీపంచమినే వసంత పంచమి అని మదన పంచమి అని అంటారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల అందరి పైన ఆ చదువుల తల్లి కృపా కటాక్షాలు ఎల్లపుడూ వుండాలని వారిని అందరినీ సన్మార్గంలో నడిపించాలని ఆ తల్లిని ప్రార్థించారు. ఈ కార్ర్యమంలో విద్యార్థినీ విద్యార్థులు వారితల్లిదండ్రులు ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**- ఎంపీఓకు వినతి పత్రం: మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి డిమాండ్**



**తొలి అక్షరం/మాడ్గులపల్లి/జనవరి: 23:** మాడుగులపల్లి మండల పరిధిలోని గజాలపురం గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి శుక్రవారం ఎంపీఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ఏళ్లకొద్ది పనిచేయుచున్న గ్రామ మల్టీపర్పస్ కుక్కమూడి వెంకటయ్య అనే వ్యక్తిని వీధుల్లోకి రానివ్వకుండా ఆపేయడం సరికాదన్నారు. తక్షణమే విధుల్లోకి తీసుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ , మాజీ సర్పంచ్ పోలగాని కృష్ణయ్య, మండల అధ్యక్షులు జక్క నాగరాజు, సంపత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఈరోజు వలిగొండ మండల

## చేనేత కార్మికులకు సంఘీభావంగా మాజీ ఎంపీటీసీ పలుసం రమేష్




**తొలి అక్షరం:వలిగొండ, జనవరి, 23:** కేంద్రంలో చేనేత కార్మికుల రుణమాఫీ వారి సమస్యలు పరిష్కరించాలని రిలే నిరాహార దీక్షలు చేస్తున్న పద్మశాలి సంఘానికి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ వలిగొండ మాజీ ఎంపీటీసీ పల్సం రమేష్ గారు పట్టణ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్, పబ్బు స్వామి పాల్గొన్నారు

## పేదింటి ఆడబిడ్డలకు వరప్రదాయిని కళ్యాణ లక్ష్మి పథకం

**- కళ్యాణ లక్ష్మి చెక్ పంపిణిలో - నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్**



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో భాగంగా నెక్కొండ గ్రామంలోని కోడారీ అనిత కి కళ్యాణలక్ష్మి చెక్కు అందించిన నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ , నెక్కొండ తహసీల్దార్ వేముల రాజ్ కుమార్, గట్ల వరుణ్ పాల్గొన్నారు..

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/ఏన్కూర్ జనవరి 24:** ఏన్కూరు మండలం రేపల్లెవాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు జాస్తి జనార్ధన్, కమ్మ సంఘం మాజీ మండల అధ్యక్షుడు తోట రాధాకృష్ణ, తెలుగు యువత మండల అధ్యక్షుడు ఎల్లంపల్లి వేణు, నాయకులు గాదే శేషయ్య, ఏరువ నవీన్, గారపాటి అశోక్, లగడపాటి నరసింహారావు, రావెళ్ల వీరయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.



## నేతాజీ ధైర్య సాహసాలు నేటితరం యువతకు ఆదర్శం: మాస్టర్ అహ్మద్ ఖాన్

- నేతాజీ ఆశయా అడుగుజాడల్లో కొనసాగుదాం.
- షాద్ నగర్ పట్టణ కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు
- న్యూ పవర్ కుంపు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 23:** నేతాజీ ధైర్యసాహసాలు నేటి తరం యువత అలవర్చుకోవాలని న్యూ పవర్ కుంపు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ పిలుపునిచ్చారు.ఆయన జన్మదినాన్ని పురస్కరించుకున్న సందర్భంగా షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని ఆయన విగ్రహానికి విద్యార్థులతో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళాలు అర్పించారు.ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూడనేతాజీ సుభాష్ చంద్రబోస్ ధైర్యసాహసాలు, త్యాగబుద్ధి, దేశభక్తి నేటి తరం యువత తప్పనిసరిగా అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరంలో అసమాన పోరాటం చేసిన నేతాజీ జీవితం ప్రతి యువకుడికి ఆదర్శమని పేర్కొన్నారు.దేశం కోసం తన ప్రాణాలనే అంకితం చేసిన మహానాయకుడిగా నేతాజీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. యువత చదువుతో పాటు క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, దేశసేవ భావనను పెంపొందించుకోవాలని సూచించారు. అలా చేసినప్పుడే దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగగలరని తెలిపారు.నేతాజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి తనవంతు బాధ్యత నిర్వర్తించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో న్యూ కుంపు అకాడమీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ ఉన్నత పాఠశాల నెక్కొండలో వసంత పంచమి వేడుకలు

- నెక్కొండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 23:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని వసంత పంచమిని పురస్కరించుకొని జెడ్పి ఉన్నత పాఠశాల నెక్కొండ యందు పదవ తరగతి చదువుతున్న కుమారి కాయితోజు సోనాలిక, ప్రాథమిక పాఠశాల నెక్కొండలో చదువుతున్న ఒకటి రెండు మూడు తరగతులు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో సుమారు 20 మంది విద్యార్థిని విద్యార్థులకు పెన్సిల్లు మరియు ఎరేజర్స్ అదేవిధంగా నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల నెక్కొండ ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ,చిన్నతనం నుండే సోనాలిక ఇటువంటి సేవాగుణం అలవర్చుకోవడం చాలా అభినందనీయమని అదేవిధంగా భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి ఎంతో ఉన్నతంగా ఎదగాలని సోనాలికను ఆశీర్వదించారు ఈ విధంగా విద్యార్థులందరూ చిన్నతనం నుండే సేవాగుణం అలపర్చుకున్నట్లయితే ఇతరులకు సేవ చేసే గుణం అలబడుతుందని తెలియజేశారు ఇటువంటి సేవాగుణం చిన్నతనం నుండే అలవర్చుకున్నట్లయితే భవిష్యత్తులో కూడా ఎంతో మంది విద్యార్థులకు చేయూతనివచ్చని అదేవిధంగా ఎంతోమందికి ఆదర్శంగా ఉండడానికి అవకాశం ఉంటుందని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు భారతి, బిక్షపతి,మాలతి,భద్రు,రాజేందర్ మరియు కుమార్ పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల రిలే నిరాహార దీక్ష విరమింప చేసిన చేనేత జౌలి శాఖ ఏ.డి శ్రీనివాస్




**తొలి అక్షరం:వలిగొండ, జనవరి, 23:** వలిగొండ మండల కేంద్రంలో గత రెండు రోజులుగా చేనేత కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని జిల్లా చేనేత జౌలి శాఖ ఏ.డి శ్రీనివాస్ సందర్శించారు.చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు జిల్లా నందయ్య మాట్లాడుతూ.. వలిగొండ మండలంలో 150 మంది చేనేత కార్మికులకు 1 కోటి 8 లక్షల నాలుగు వేల రూపాయలు రుణమాఫీ , 315 చేనేత కార్మికులకు నేతన్న పొదుపు 8 నెలలుగా పెండింగ్లో ఉన్నాయని వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు ఆరోగ్య భీమా అందించాలని, వర్క్ షెడ్ల ఏర్పాటుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు...ఏడి శ్రీనివాస్ మాట్లాడుతూ రుణమాఫీ కి సంబంధించి రెండు మూడు రోజుల్లో నిధులు విడుదలవుతాయని చెక్కులు అందజేస్తామని హామీ ఇచ్చారు. నేతన్న పొదుపు, ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతామని తెలియజేశారు. ఏడి శ్రీనివాస్ హామీ మేరకు చేనేత కార్మికులు రిలే నిరాహార దీక్షను విరమించారు. ఏడి శ్రీనివాస్ స్థానిక ఎమ్మార్వో దశరథ కార్మికులకు నిమ్మరసం అందజేసి దీక్ష విరమింప చేశారు. పట్టణ సంఘం గౌరవ అధ్యక్షుడు సాయి యాదగిరి , పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు , కార్మిక సంఘం అధ్యక్షులు జిల్లా నరేందర్ ,మార్కండేయ అసోసియేషన్ అధ్యక్షులు మిరియాల భాస్కర్ , మరియు వలిగొండ పట్టణ చేనేత కార్మికులు, గంజి నారాయణ, దొంత శంకరయ్య , నామాల జగన్మోహన్ ,పెండే విగ్నేష్ , గుంటి రవీందర్ , గంజి బాల నరసింహ, ఐటి పాముల మీనయ్య, ఎలగందుల లెనిన్ , వంగరి రమేష్ ,మిర్యాల వెంకటేశం, మహేశ్వరం చంద్రమౌళి, కూరపాటి భూమయ్య , గర్దాస్ మనోహర్ చిందంసత్తయ్య,గంజి వెంకటేశం, పాపని రాజు, మేన ఆంజనేయులు, గర్దాస్ ఆంజనేయులు, గుంటి రమేష్, చిందం యాదగిరి, పారుపల్లి నరసింహ, రచ్చ వెంకటేశం, ఎక్కలాదేవి శ్రీనివాస్, బోడో కుమార్, కర్నాటి వెంకటేశం, ముడుదొడ్ల శేఖర్, రచ్చ సంతోష్, గంజి ఉపేందర్, పారుపల్లి వెంకటేశం, గంజి చంద్రయ్య, సుంకి విక్రమ్, మరియు వెలువర్తి మిశ్రమ చేనేత సహకార సంఘం చేనేత కార్మికులు వేముల భాస్కర్ నామాల ఉప్పలయ్య కొండ లక్ష్మయ్య ఎక్కలదీవి సిద్దయ్య రవ్వ శ్రీరంగం చిందం వెంకటేశం, మహేశ్వరం ఇస్తారి, మరియు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## అఫ్జల్గంజ్ వయా నర్సప్పగూడ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి

- రాజేంద్రనగర్ డిపో మేనేజర్కు వినతిపత్రం అందజేత
- నర్సప్పగూడ గ్రామ సర్పంచ్ కోడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 23:** నర్సప్పగూడ గ్రామానికి తక్షణమే బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామ సర్పంచ్ కోడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్ సంబంధిత అధికారులను కోరారు. దూర ప్రాంతాలకు వెళ్లేందుకు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ మేరకు శుక్రవారం రాజేంద్రనగర్ బస్ డిపో మేనేజర్‌ను కలిసి, అఫ్జల్ గంజ్ నుంచి కొత్తూరు మీదుగా నర్సప్పగూడకు బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామానికి నిత్యావసరాల రాకపోకలు, విద్యార్థుల విద్యాభ్యాసం, రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్‌కు తరలించడం,ఉద్యోగులు కార్మికులు సకాలంలో పనికి చేరుకోవడం వంటి అంశాలలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో గర్భిణులు, వృద్ధులు ఆసుపత్రులకు వెళ్లేందుకు కూడా సరైన రవాణా లేక ఇక్కట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ అభివృద్ధికి రవాణా సౌకర్యం అత్యంత కీలకమని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే బస్సు సర్వీసులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని డిపో మేనేజర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పలసిద్దయ్య, వార్డ్ సభ్యులు కొండన్న గూడెం సత్యం, జంగిలి శేఖర్, కొంగర రాజు, గ్రామస్తులు కట్న శేఖర్, బిజిల్ కుమార్ , నీరాటి రఘు, పెంట మీద శ్రీకాంత్, మంగలి అనిల్, నీరాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాలకు గడువు పెంపు

- టీజీ ఆర్ఎస్ జెసి గర్ల్స్ ప్రిన్సిపాల్ జి శ్రీదేవి



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ గురుకుల విద్యాలయాలలో 5వ, తరగతి ప్రవేశం పొందాలనుకునే విద్యార్థిని లకు ఈనెల 25వ తేదీ వరకు అవకాశం ఉందని టిజిఆర్ఎస్ జేసీ గర్ల్స్ నెక్కొండ పాఠశాల ప్రిన్సిపల్ జి శ్రీదేవి తెలిపారు 2026 -27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశ దరఖాస్తులను సమర్పించడానికి ఈనెల 25వ తేదీని చివరి గడువుగా నిర్వహించడం జరిగింది. దరఖాస్తు చేసుకోవడానికి 4వ, తరగతి చదువుతున్నవారు అర్హులు మరియు స్టడీ సర్టిఫికెట్,కులం,ఆదాయ,ధ్రువీకణ పత్రాలతో అప్లికేషన్ చేయడం కొరకు అవసరం. **పరీక్ష నిర్వహణ తేదీ ఫిబ్రవరి 22.** ఇదివరకే అప్లికేషన్ చేసిన విద్యార్థులకు తమ అప్లికేషన్లో ఏమైనా తప్పులు ఉంటే మార్పులు చేసుకొవలనుంటే 25వ తేదీ లోపు సరి చేసుకోవచ్చు. ప్రభుత్వ గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు లభించడంతో ఈ ప్రవేశపరకు భారీగా పోటీ నెలకొనే అవకాశం ఉంది.కావున అర్హత గల విద్యార్థినిలు వారి యొక్క తల్లిదండ్రులు ఇట్టి అవకాశాన్ని సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని, వినియోగించుకోవాలని పి జి ఆర్ ఎస్ మరియు జూనియర్ కాలేజ్ గర్ల్స్ నెక్కొండ పాఠశాల ప్రిన్సిపల్ జి శ్రీదేవి ప్రకటనలో తెలిపారు.

## నాగారం ప్రాథమిక పాఠశాలలో వసంత పంచమిని పురస్కరించుకొని... నూతన విద్యార్థులకు అక్షరభ్యాసం

- ప్రధానోపాధ్యాయురాలు నామవరపు లక్ష్మీ ప్రియ.



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 23:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని నాగారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు వసంత పంచమి పవిత్ర శుక్రవారం రోజు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు నామవరపు లక్ష్మీ ప్రియ, ఉపాధ్యాయులు యజ్ఞం అవినాష్, పొనకంటి పద్మ లు చొరవ తీసుకుని, పురోహితులు ఉప్పల లక్ష్మణ్ సమక్షంలో పొనకంటి సిద్వన్, భూంబత్తుల రీషిక, కొంగ చతుర్వేద్ లకు శ్రీ, ఓం, అ, ఆ అనే నామాలతో, గురుబ్రహ్మ, గురువుష్ణు గురు దేవో మహేశ్వర శ్లోకంతో విద్యార్థులకు అక్షర అభ్యాసం చేపించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతు ప్రతి వసంత పంచమికి రోజున పాఠశాలలో నూతన విద్యార్థులకు అక్షరభ్యాసం చేస్తున్నామని, సరస్వతి లక్ష్మీ అమ్మవారి కటాక్షంతో విద్యార్థులకు చదువులు నేర్పిస్తే వారు ఉన్నత విద్యావంతులుగా తయారౌతారని తెలిపారు. వారితో పాటు ఎండీ నజీమ, విద్యార్థుల తల్లి దండ్రులు పొనకంటి రమేష్, పొనకంటి సువర్ణ, భుంభత్తుల రాకేష్, కొంగ ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగామాంటిస్సోరి హైస్కూల్‌లో వసంత పంచమి వేడుకలు

- పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్త మధుకర్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 23:** మండల కేంద్రంలో వసంత పంచమి సందర్భంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని మాంటిస్సోరి హై స్కూల్‌లో వేద పండితులచే సరస్వతి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్త మధుకర్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ తాటిపర్తి అంజన్ రెడ్డి,మాట్లాడుతూ విద్యార్థులు మంచి విద్యను, అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆకాంక్షించారు.హెడ్ మాస్టర్ కొత్త మధుకర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబర్చాలని సూచించారు. విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన ప్రతి సహాయానికి పాఠశాల యాజమాన్యం ఎల్లప్పుడూ తోడుంటుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ట్రెజరి డాక్టర్ రెంటాల ఆనంద రావు, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# పిఆర్సి ఫిట్మెంట్‌ను ప్రకటించాలి

**పెండింగ్ డిఎను తక్షణమే విడుదల చేయాలి**

**టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మమ్మద్ రఫీ**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జనవరి 23:** పిఆర్సి ఫిట్మెంట్ ను ప్రకటించారని, పెండింగ్ డిఏ ను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ రఫీ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంయుక్త కలెక్టరేట్ పౌర సంబంధ శాఖ కార్యాలయంలో ౹+ూ జిల్లా కార్యవర్గ (జుజ) క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ౹+ూ జిల్లా సంఘ బాధ్యులు, ౹+ూ ఫోరమ్ కార్యవర్గ సభ్యులు, ౹+ూ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై, సంఘ బలోపేతం, ఉద్యోగుల సంక్షేమం, ఉద్యోగులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా, ఈ నెల 31-01-2026 న నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం దృష్ట్యా, జిల్లా సంఘం తరఫున ప్రభుత్వాన్ని కోరుతూ ప్రధాన డిమాండ్లను ఏకగ్రీవంగా ఆమోదించారు.1-7-2023 నుండి పిఆర్సి ఫిట్‌మెంట్‌ను 50%గా వెంటనే ప్రకటించాలి.2.5 పెండింగ్ డీఏ (ణూ)లను తక్షణమే విడుదల చేయాలి,పెండింగ్ బిల్లుల చెల్లింపులు వెంటనే చేయాలి, హెల్త్ కార్డుల ద్వారా క్యాష్‌లెస్ వైద్య సదుపాయం కల్పించాలి, పెన్షనరీ బెనిఫిట్స్‌ను ఆలస్యం లేకుండా విడుదల చేయాలి, జిల్లా కేంద్రాల్లో ఎ=ూ హెచ్ఆర్ఏ ను పెంచాలని, జిల్లా అసోసియేషన్‌కు శాశ్వత స్థలాన్ని కేటాయించాలని, జిల్లాలోని అధికారులు వినియోగిస్తున్న అద్దె వాహనాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులు ఎదుర్కొంటున్న న్యాయసమ్మత సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా, తక్షణమే పరిష్కరించాలని కోరారు.తమ డిమాండ్లు పరిష్కారం కాకపోతే, భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు సమావేశంలో



స్పష్టం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, మహబూబాబాద్ జిల్లా రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ 2026 ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా లోని అధికారులు అన్ని విభాగాలలో శక్తివంచన లేకుండా పని చేసి, జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొప్పు ప్రసాద్, సహాధ్యక్షులు శ్రీనివాస్ వేల్పుల, కోశాధికారి రాజశేఖర్, పబ్లిసిటీ సెక్రటరీ పసునూరి రాజేంద్రప్రసాద్, జీఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ, జిల్లా ట్రెజరీ అధికారి సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి హరి ప్రసాద్, ఫిషరీస్ శాఖ అధికారి వీరన్న, జిల్లా పశు వైద్య అధికారి కిరణ్ కుమార్ , సంయుక్త కార్యదర్శి నరేశ్, సోమ్లు, వెంకట్ రెడ్డి, ప్రియదర్శిని, తిరుపతి రెడ్డి, అబ్దుల్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా మెగా టీచర్ పేరెంట్ మీటింగ్..





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 23:** ప్రభుత్వ జూనియర్ కళాశాల షాద్ నగర్ లో ఘనంగా పేరెంట్ టీచర్ సమావేశం కళాశాల ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత విజయవంతంగా జరిగింది.ఈ సందర్భంగా జూనియర్ కళాశాలకు ఈ కళాశాల పూర్వ విద్యార్థి అయిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారం మరువలేదని ఎవరు చేయలేరని కొనియాడిన ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి. ఈ కళాశాల చదివిన విద్యార్థి ఎమ్మెల్యేగా ఉన్నందుకు ఈ కళాశాలకు ఎంతో గర్వకారణం అని పేర్కొన్నారు.అలాగే ఇంకో పూరి విద్యార్థి డాక్టర్ సామ రవీందర్ రెడ్డి సివిల్ సర్వీస్ స్థాయి వాళ్లకు పుస్తకాలు రాసే స్థాయిలో ఉన్నందుకు ఈ కళాశాలకు గర్వకారణం అని తెలిపారు.మేమందరము ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఉన్నత స్థానంలోకి వచ్చిన వాళ్ళమే షాద్నగర్ ఎమ్మార్వో నాగయ్య.. పేరెంట్స్ మీ పిల్లలను రోజూ పరిశీలించండి డి .ఐ. ఈ .వో వెంక్యా నాయక్. ప్రభుత్వ కళాశాలపై నమ్మకం ఉంచండి మీ నమ్మకాన్ని వమ్ము చేయము కళాశాల ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి.. మీకున్న సమస్యలన్నింటికీ ఏకైక పరిష్కారం చదువు ఒక్కటే. జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి ప్రస్తుత అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి.. తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం లో భాగంగా ఈరోజు ఉదయం షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రాండ్ మెగా టీచర్ పేరెంట్ ఈ మీటింగ్ చాలామంది విద్యార్థులు తల్లిదండ్రులు హాజరయ్యారు. అలాగే ఈ పేరెంట్ టీచర్ మీటింగ్ ను ఉద్దేశించి షాద్ నగర్ ఎమ్మార్వో నాగయ్య మాట్లాడుతూ ఇప్పుడు మేము అందరం ప్రభుత్వ పాఠశాలలను చదువుకొని ఉద్యోగాలు సాధించిన వాళ్ళమే కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాలయాలు చదువుకుంటే లైఫ్ స్కిల్స్ బాగా నేర్చుకోవచ్చని తన అనుభవాలను చెప్పారు. ఇంటర్ విద్యా డి ఐ ఈ ఓ వెంక్య నాయక్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో అత్యాధునికమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని అధ్యాపక ఖాళీలు లేకుండా చూస్తున్నామని ఇంకా నాణ్యమైన విద్యను అందించడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ లాస్ట్ ఇయర్ కు ఈ సంవత్సరానికి అద్భుతమైనటువంటి అడ్మిషన్లు జరిగాయి అదే విధంగా 95% పైగా మార్కులు తెచ్చుకునే విద్యార్థుల సంఖ్య కూడా మా దగ్గర పెరిగింది . వచ్చే సంవత్సరం ఇంకా నూతన మార్పులు ప్రవేశపెట్టి విద్యార్థులకు ఇంకా నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్పడం జరిగింది. ఈ కళాశాలకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారం మరువలేని రాష్ట్రంలోనే ఏ ఎమ్మెల్యే చేయని విధంగా ఈ కళాశాలను తీర్చిదిద్దుతున్నారని సభలో అభినందించారు.ఈ కళాశాల విద్యార్థిగా సివిల్ సర్వీస్ గ్రూప్స్ వారికి పుస్తకాలు రాసిన రవీందర్ రెడ్డి ఇటీవల రాసిన ఇండియన్ ఎకానమీ పుస్తకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారని తెలుపుతూ అలాంటివారు ఈ కళాశాల పూర్వ విద్యార్థులు కావడం చాలా సంతోషకరమని అంటూ అభినందించాడు.ఇంతకన్నా గొప్పగా మీరు ఎదగాలని కళాశాల విద్యార్థులకు వివరించాడు . జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుత అర్థశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మీకు ఏ సమస్య ఉన్నా దానికి చదువే పరిష్కారం అని, అలాగే మీరు ఎంచుకున్నటువంటి స్నేహితులు అత్యంత మంచి వారై ఉండాలని, పేరెంట్స్ మాట వినాలని, మీకు మీరే సొంతంగా జీవితం గురించి అవగాహన కలిగి ఉండాలని ఆ టెంపో ను జీవితంలో స్థిరపడేంతవరకు కొనసాగించాలని చెప్పడం జరిగింది. అధ్యాపకులతో పెద్దవాళ్లతో మంచి సంబంధాలు ఎల్లప్పుడూ కలిగి ఉండాలని తెలపడం జరిగింది. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ మా విద్యార్థులకు 95% పైగా మార్కులు వచ్చినందుకు మాకు చాలా ఆనందంగా ఉంది ఇక్కడ ప్రిన్సిపాల్ సర్వేశ్వర్ రెడ్డి ఇతర అధ్యాపకులు రెస్పాన్స్ చాలా మంచిగా ఇస్తారని ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. మా పిల్లలకు ఇలాగే మీ సహకారం ఎల్లప్పుడూ ఉండాలని పేరెంట్స్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఫరూఖ్ నగర్ మండల ఎంఈఓ మనోహర్,పూలే డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రీతి,ఫరూక్ నగర్ బాయ్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ రాజశేఖర్ రెడ్డి, గర్ల్స్ హై స్కూల్ హెడ్ మాస్టర్ పద్మ కుంట హై స్కూల్ నుండి రాంచందర్, అమ్మ ఆదర్శ పాఠశాల నుండి సరిత, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# పార్టీ లైన్ దాటితే ఎవరినీ వదిలిపెట్టం క్రమశిక్షణ చర్యలు తప్పవు

- **రాజులకొత్తపల్లి గ్రామ కాంగ్రెస్‌లో కఠిన నిర్ణయం**
- **పార్టీ వ్యతిరేక కార్యకలాపాలపై గ్రామ శాఖ అధ్యక్షుడు దేగల వెంకన్న స్పష్టమైన హెచ్చరిక**
- **యడమాల రామచంద్రారెడ్డిపై సస్పెన్షన్ వేటు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 23:** నెల్లికుదురు మండల కేంద్రంలోని రాజులకొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేగల వెంకన్న పార్టీ క్రమశిక్షణకు భంగం కలిగించే చర్యలపై కఠిన నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించిన యడమాల రామచంద్రారెడ్డిని గ్రామ కాంగ్రెస్ శాఖ తరఫున సస్పెండ్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.ఈ సందర్భంగా దేగల వెంకన్న మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ అంటే క్రమశిక్షణ, అంకితభావం. పార్టీ లైన్ దాటి వ్యక్తిగత ప్రయోజనాల కోసం వ్యవహరిస్తే ఎవరినీ వదిలిపెట్టం. పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలపై కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేగల గణేష్, రెండవ వార్డు సభ్యులు తుల రామ్మూర్తి, మాజీ ఎంపీటీసీ వెల్డి గోవర్ధన్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, తోట శ్రీనివాస్ రెడ్డి, తూల నరేందర్, కొండ నారాయణ రెడ్డి, కొండ దామోదర్ రెడ్డి, కొండ వెంకట నరసయ్య, తూల ప్రణయ్, మెట్టు జాంపిరెడ్డి, గడ్డమీద వేణు, దేగల మల్లయ్య, దే రెడ్డి వెంకన్న, తుటి జగన్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# వసంత పంచమి వేళ అక్షరాలకు శుభారంభం విజ్ఞాన్ హై స్కూల్లో సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహణ

**చదువు భయం కాదుడ భవిష్యత్తుకు వెలుగు : ప్రిన్సిపల్ గంజి అర్చన రెడ్డి**

**ప్లేవే బోధనతో విద్యార్థుల్లో ఉత్సాహం**

**తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమక్షంలో విజయవంతమైన కార్యక్రమం**




**తొలి అక్షరం/ఇనుగుర్తి, జనవరి 23 :** ఇనుగుర్తి మండల కేంద్రంలో గల విజ్ఞాన్ హై స్కూల్లో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజున విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపల్ గంజి అర్చన రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రిన్సిపల్ గంజి అర్చన రెడ్డి మాట్లాడుతూ,"చదువు అంటే భయం కాదుడ అది మీ భవిష్యత్తుకు మార్గం చూపే వెలుగు. అక్షరాలతో మొదలైన ఈ ప్రయాణమే రేపటి విజయానికి పునాది" అని అన్నారు.విజ్ఞాన్ హై స్కూల్లో అమలవుతున్న ప్లేవే బోధనా విధానం వల్ల విద్యార్థులు సులభంగా, ఉత్సాహంగా, ఖచ్చితత్వంతో నేర్చుకుంటున్నారని ఆమె వివరించారు. ఈ విధానం ద్వారా పిల్లల్లో నేర్చుకోవాలనే ఆసక్తి పెరుగుతుండటంతో పాటు, తల్లిదండ్రులు కూడా పాఠశాల వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు.ఈ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం జరగడం విద్యార్థుల జీవితాల్లో శుభారంభంగా నిలిచిందని కార్యక్రమంలో పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

# సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరించిన చెరువు ముందు తండా సర్పంచ్ కునుసోతు మంగమ్మ -శ్రీనివాస్



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చెరువు ముందు తండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తెలంగాణ మహా జాతర సమ్మక్క సారలమ్మ 2026 జాతర పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయానికి అర్థం పట్టే ఆడబిడ్డల అడవి తల్లుల జాతర కూ కొత్త గ్రామపంచాయతీ గా ఏర్పడిన తండా చెరువు ముందు తండా గ్రామపంచాయతీ వాసులు, తండ వాసుల తరఫు నుండి మేడారం జాతరకు బయలుదేరుతున్న తరుణంలో పోస్ట్ ఆవిష్కరించిన సర్పంచ్ కునుసోతు మంగమ్మ- శ్రీనివాస్ తండావాసులు మూడు రాంబాబు, విజేందర్, భూక్య హరిలాల్ మాజీ ఉపసర్పంచ్, చెరువు ముందు తండా పంచాయతీ కార్యదర్శి సురేష్,వార్డు నెంబర్లు ఆల్తియా శంకర్ రోడ్డు తండా చందర్,రాంచంద్రునాయక్, కునుసోతు శంకర్,భూక్య సంతోష్ ఆరో బార్, మర్లబడా తండా మోహన్, దసురు తదితర గ్రామస్తులందరూ పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**- జాతీయ సమావేశంలో టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు రామ్ కిషన్**






మహారాష్ట్ర లోని షిరిడీలో జరుగుతున్న ఆల్ ఇండియన్ స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ మహాసభలు జాతీయ అధ్యక్షులు సురేష్ లంబ అధ్యక్షతన జరిగిన మహాసభలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ నాయకత్వంలో టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్,కార్యదర్శి వేణుగోపాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అఖిల భారత ఉద్యోగుల సమైక్య సమావేశాలలో సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఇన్కంటాక్స్ పరిధిని పెంచాలని, ప్రవేటైజేషన్ ను వ్యతిరేకించలని,కాంట్రాక్ట్ హౌసెస్ విధానాన్ని రద్దు చేయాలని ఈ సమావేశాలలో అనేక తీర్మాలు చేసినట్టు జిల్లా అధ్యక్షులు రామ్ కిషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు,రాష్ట్ర కోశాధికారి ముత్యాల సత్యనారాయణ,భూపాలపల్లి అధ్యక్షులు బూరుగు రవి,కార్యదర్శి రామారావు,చిరంజీవి వివిధ జిల్లాల బాధ్యులు పాల్గొన్నారు

# గంగుల పూలమ్మ- శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం ముగ్గుల పోటీలు

- **గంగుల వెంకటరెడ్డి- శ్రీలత మాజీ సర్పంచ్ నీర్నంల**

**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 23:**

రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో గంగుల పూలమ్మ శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం తేదీ 25 /1/ 2026 రోజున మధ్యాహ్నం ఒకటి గంటలకు నీర్నంల గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీ లు నిర్వహిస్తున్నారు ప్రథమ బహుమతి 5016 ద్వితీయ బహుమతి 3016 తృతీయ బహుమతి 1516ఎవరి రంగులు వారే తెచ్చుకోవలెను స్థలం గ్రామపంచాయతీ పరిధిలో గెలుపొందిన వారికి ప్రాథమిక పాఠశాలలో బహుమతులు ఇవ్వబడును బహుమతుల దాత గ్రామ మాజీ సర్పంచ్ గంగుల వెంకటరెడ్డి శ్రీలత దంపతులు ఇట్టి కార్యక్రమాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పత్రికా ప్రకటనలో తెలిపినారు

# రేపల్లెవాడ గ్రామపంచాయతీలో నూతన నర్సరీ ప్రారంభోత్సవం

**• ఉపాధి హామీ నర్సరీ పనుల ప్రారంభం: సర్పంచ్ అజ్మీర సురేష్ నాయక్**



**తొలి అక్షరం/ఏన్కూర్ జనవరి 24:** ఏన్కూరు మండలం రేపల్లెవాడ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన వివిధ అభివృద్ధి పనులతో పాటు, నర్సరీ పనులను సర్పంచ్ అజ్మీర సురేష్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అజ్మీర సురేష్ నాయక్ మాట్లాడారు. గ్రామీణ ఉపాధి అవకాశాలు పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాభివృద్ధి లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అర్హులైన వారికి పని కల్పించడంతో పాటు గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతామని పేర్కొన్నారు. అలాగే గ్రామంలో అవసరమైన మొక్కలను స్థానికంగానే పెంచే ఉద్దేశంతో నర్సరీ ఏర్పాటు చేయడం వల్ల హరితాభివృద్ధికి బలమైన పునాది పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్ ఫీల్డ్ అసిస్టెంట్ భూక్య నరసింహారావు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కాల పరిమితి ముగిసిన వాహనాలపై సత్వరమే చర్యలు చేపట్టండి

**• హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**








నియమ నిబంధనల ప్రకారం కాల పరిమితి ముగిసిన వాహనాలపై సత్వరమే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో రోడ్డు భద్రతా కమిటీ సమావేశాన్ని ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా వివిధ శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి,రవాణా,పోలీస్,ఇతర శాఖల అధికారులు రోడ్డు భద్రతకు సంబంధించిన వివిధ అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయా అంశాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ...మేడారం జాతర నేపథ్యంలో రోడ్డు మార్కింగ్ పనులు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రజల్లో మరింత అవగాహన చర్యలు చేపట్టాలని అన్నారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగినవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు డివైడర్ ల వద్ద సెంట్రల్ లైటింగ్ సిస్టం సరిగా పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన కూడళ్ల లో లైట్ల కెపాసిటీని పెంచాలని,ముఖ్యంగా హసన్ పర్తి,ఎల్కతుర్తి,రోడ్డు,కే.యూ.సి.,హసన్ పర్తి పెద్ద చెరువు,ఆత్మకూరు తదితర ఏడు చోట్లను ప్రమాద కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని, ప్రమాదాలకు గల కారణాలు తెలుసుకొని చర్యలు చేపట్టాలని అన్నారు. యువత అధిక స్పీడ్ గా వెళ్లడం ద్వారా అధికంగా ప్రమాదాలకు గురి కావడం జరుగుతుందని,అందుకు గాను ఉన్నత విద్యను అభ్యసించే 18 సంవత్సరాలు దాటిన యువతకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రధాన రోడ్లపై సీ సీ కెమెరాలు ఏర్పాటు తోపాటు నిర్వహించాలని పోలీసు అధికారులను సూచించారు. 15 సంవత్సరాలు పూర్తయిన పాఠశాల వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్ జారీ చేయడం జరగదని,రోడ్డుపై నడిపితే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. జిల్లాలో 7 ఓవర్ ,38 డ్రంక్ అండ్ డ్రైవ్ లోడ్ వాహనాలకు కేసులు నమోదు చేశామని రవాణా శాఖ ఉప కమిషనర్ సురేష్ రెడ్డి తెలిపారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, రవాణా శాఖ ఉప కమిషనర్ సురేష్ రెడ్డి,డి టి ఓ వేణిగోపాల్ ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు,ఆర్టీసీ డిపో మేనేజర్ ధరమ్ సింగ్,జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి వేణుగోపాల్,ఎం వి ఐ రమేష్ రాథోడ్,జిడబ్ల్యూఎంసి డి.ఈ.శ్రీకాంత్,డి.ఈ.ఓ గిరిరాజ్ గౌడ్,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా గౌరీ సహిత చంద్రశేఖర స్వామి కళ్యాణ మహోత్సవం

**• నూతన పట్టు వస్త్రాలు తలంబ్రాలు అందించిన గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి ప్రేమలత దంపతులు**





**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 23:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో గౌరీ సహిత చంద్రశేఖర స్వామి బ్రహ్మోత్సవాలు బ్రహ్మశ్రీ బేతోజు .సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి కళ్యాణ మహోత్సవానికి గ్రామ ప్రథమ పౌరుడు కందిమల్ల గోపాల్ రెడ్డి ప్రేమలత దంపతులు నూతన పట్టు వస్త్రాలు తలంబ్రాలు అందించినారు. గ్రామంలో ఉదయం గణపతి పూజ ధ్వజారోహణము కలశ స్థాపనలు సహస్ర గట్టాభిషేకము గ్రామంలో చక్కటి పండుగ వాతావరణం నెలకొన్నది వీధి వాడల పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లు గంగుల వెంకట్ రెడ్డి ఆవుల పద్మ నరసింహమాజీ ఎంపీటీసీ రామ్ సునీత శివకుమార్ మాజీ ఉపసర్పంచ్ చల్ల అనిత సత్య ప్రకాష్ వార్డ్ మెంబర్లు బోయిని ఐలమ్మ ముత్యాల కిషన్ శానగొండ. మల్లికార్జున చారి శానగొండ. రవళి కట్ట కుమార్ గ్రామ పెద్దలు. వల్లే లింగారెడ్డి వల్లే వెంకట్ రెడ్డి బత్తుల మాధవరెడ్డి వల్లే శేఖర్ రెడ్డిమస్కే బాబు యాదవ సంఘం అధ్యక్షులు ఆవుల క్రాంతి కుమార్ ఆవుల శ్రీధర్రుద్ర గణేష్ ఆవుల అశోక్ ఆవుల విజయ్ భజన బృందం మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మహిళలకు పెద్దపీట








**• మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ పస్తం),జనవరి23:** మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, వ్యాపారవేత్తలుగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి సాధ్యమని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఆయాంలోనే మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మండల కేంద్రంలో 47 లక్షలతో నిర్మించిన ఇందిరా మహిళా శక్తి ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్ భోజనశాలను ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ లో డి ఆర్ డి ఓ పి డి వసంత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళ అభివృద్ధే తెలంగాణ ప్రగతికి దిక్సూచి నినాదంతో సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్ర చరిత్రలోనే గుర్తింపు ఉండే విధంగా పాలకుర్తిలో నిర్మించిన ఫంక్షన్ హాల్ ను మహిళా సంఘాలకు అప్పగించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ మహిళ అభివృద్ధికి నిదర్శనం అన్నారు. మహిళలందరినీ కోటీశ్వరులను చేసి పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దాలని సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంఘాలకు 40 వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందించారని తెలిపారు. రాబోవు రెండు ఏళ్లలో 60 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందించి ఆర్థికంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణించేందుకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి, ప్రజా ప్రభుత్వానికి దొరికిందన్నారు. డ్వాక్రా సంఘాల్లో ఉన్న మహిళలు వ్యాపారాలు చేసుకునేందుకు పదిలక్షల రుణ సహాయాన్ని అందిస్తున్నామని, పదిలక్షల రుణ సహాయం లో నాలుగు లక్షలు రాయితీ ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను సైతం మహిళల పేరున మంజూరు చేస్తున్నామని అన్నారు. పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫామ్ లు అందించేందుకు మహిళా సంఘాల కి అవకాశం కల్పించామని తెలిపారు. ప్రతి మహిళ డ్వాక్రా సంఘాల్లో ఉండే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నాడని తెలిపారు. వృద్ధులకు, వికలాంగులకు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి ఆర్థికంగా అభివృద్ధి చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను డ్వాక్రా మహిళలకు అప్పగించామని తెలిపారు. మేడారం జాతరలో వ్యాపారాలు నిర్వహించేందుకు మహిళలకు ప్రాధాన్యత కల్పించామని తెలిపారు. మహిళా సంఘాల్లో ఉంటూ రుణాలు తీసుకున్న మహిళలు ప్రమాదవశాత్తు మృతి చెందితే మహిళా కుటుంబాలను ఆదుకునేందుకు 10 లక్షల ప్రమాద బీమా తో పాటు రెండు లక్షల రుణబీమాను అందించినామని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 5000 మంది మహిళలకు 45 కోట్ల ప్రమాద బీమాను అందించామని తెలిపారు. మత్స్యకార మహిళలకు చేపల వ్యాపారం చేసుకునేందుకు మొబైల్ వాహనాలను అందిస్తామని తెలిపారు. నారాయణపేట జిల్లాలో ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి మహిళలకు పెట్రోల్ పంపును మంజూరు చేశామని, పెట్రోల్ పంపు నిర్వహణతో మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధిస్తున్నారని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో పెదవంగర మండలానికి ఎంపీడీవో కార్యాలయం, కొడకండ్ల మండలానికి మండల సమైక్య భవనాన్ని, రాయపర్తి మండలానికి పెట్రోల్ పంపు మంజూరుకు నిధులు మంజూరు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం 3500 కోట్లు రుణాలు అందించకపోవడంతో మహిళలు ఆర్థికంగా నష్టపోయారని తెలిపారు. బాల్యవివాహాలను అరికట్టేందుకు మహిళలు చైతన్యం కావాలని, సంఘటితంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు చేస్తే రెండు సంవత్సరాల జైలు శిక్ష తప్పదని మహిళలు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. వ్యాపార, ఆర్థిక, అభివృద్ధి రంగాల్లో మహిళలు ముందుండాలని ఆకాంక్షించారు. బ్యాంకు లింకేజీ తోపాటు శ్రీనిధి నిధులను సకాలంలో చెల్లించే విధంగా సిఏ లు కృషి చేయాలని సూచించారు. సీఏ ల సమస్యలను పరిష్కరించి ఆదుకుంటామన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. మహిళల అభ్యున్నతి కోసం రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గల ఇందిరా మహిళా శక్తి ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ భోజనశాల ప్రారంభ కార్యక్రమం అనంతరం మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం మహిళలకే పెద్ద పీట వేస్తుందని తెలిపారు. ప్రతి కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేసి ఆదుకుంటుందని తెలిపారు. 2 వేల కోట్లతో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. రాష్ట్రంలోనే పాలకుర్తిలో మహిళల అభ్యున్నతికి ఇందిరా మహిళా శక్తి ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ ను, భోజనశాలను ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇంటి మహిళా బాగుంటే కుటుంబం బాగుంటుందిజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఇంటి మహిళ బాగుంటే కుటుంబం బాగుంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ అన్నారు. కోటి మంది మహిళలను కోటిశ్వరులుగా చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పాలకుర్తిలో ఇందిరా మహిళా శక్తి ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ ను నిర్మించి మహిళలకు కేటాయించడం అభినందనీయం అన్నారు. జిల్లా లో పలు చోట్ల డ్వాక్రా మహిళ సభ్యులతో వనితా టీ స్టాల్ లను ఏర్పాటు చేసి మహిళల అభ్యున్నతికి తోడ్పాటునందిస్తున్నామని తెలిపారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఉత్పత్తులను తయారు చేసేందుకు మహిళా సంఘాల సభ్యులు ముందుకు వస్తే జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. స్వయం సహాయక సభ్యులు ప్రభుత్వం ఇస్తున్న ప్రతీ ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఒక కుటుంబం అభివృద్ధి కావాలన్నా, ఒక గ్రామం అభివృద్ధి కావాలన్నా మహిళల పాత్ర చాలా కీలకం అని సూచించారు.

# సరస్వతి దీవెనలతో విద్యార్థుల్లో జ్ఞాన వికాసం పెంపొందాలి



**అంగరంగ వైభవంగా ఆర్విదా స్కూల్ ఆఫ్ ఇంగ్లీష్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు**

**తొలి అక్షరం/షాద్‌నగర్, జనవరి 23:** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని వెలి జర్ల ఆర్విదా స్కూల్ ఆఫ్ ఇంగ్లీష్ పాఠశాలలో ఉపాధ్యాయురాలు కావలి శ్రీవాణి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వసంత పంచమి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యార్థులకు పలకలు, నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు. సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులకు అపార జ్ఞానం అందించాలని దేవుడిని ప్రార్థించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ... విద్య జీవితానికి మార్గదర్శకం. జ్ఞానం ద్వారానే వ్యక్తి ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని స్పష్టం చేశారు. విద్యార్థి దశ నుంచే భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు హృదయంలో నాటుకునేలా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటువంటి వేడుకలు విద్యార్థుల భవిష్యత్తుకు సరైన మార్గనిర్దేశం చేస్తాయని, వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. వసంత పంచమి పర్వదినం విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన దీపాన్ని వెలిగించే పవిత్ర దినమని వివరించారు. క్రమశిక్షణతో చదువులపై దృష్టి సారించి, తల్లిదండ్రులు, గురువుల ఆశలను నెరవేర్చాలని సూచించారు. విద్యతో పాటు మంచి నైతిక విలువలను అలవర్చుకుని, సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పాల్గొని సరస్వతి పూజలో భాగస్వాములై కార్యక్రమానికి మరింత శోభ చేకూర్చారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు రాధిక, లావణ్య మాధవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వసంత పంచమి సందర్భంగా అడ్మిషన్ ఫీజు లేకుండా స్కూలు అడ్మిషన్లు





**వివేకానంద ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రవి ప్రకాష్**

**ఈ విద్యా సంవత్సరం నుంచి కో ఎడ్యుకేషన్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటన**

**తక్కువ ఫీజులతో విద్యార్థులకు విద్యాబోధనలు**

**విశాలమైన ఆట స్థలంతో పాటు సొంత భవనంలో కొనసాగుతున్న వివేకానంద ఉన్నత పాఠశాల**

**ఠాగూర్ హై స్కూల్ చైర్మన్ రాజేంద్రప్రసాద్ ఆశీస్సులతో ఈ పాఠశాల నడపబడుతుంది**

**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 23:** షాద్ నగర్ పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో గత రెండు సంవత్సరాల క్రితం ప్రారంభమైన వివేకానంద ఉన్నత పాఠశాల 2026 శీ 2027 సంవత్సరం కో ఎడ్యుకేషన్ ప్రారంభం చేస్తున్నట్లు వివేకానంద ఉన్నత పాఠశాల కరెస్పాండెన్స్ రవిప్రకాష్ తెలియచేశారు. వసంత పంచమి సందర్భంగా అడ్మిషన్ ఫీజు లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు తెలియచేశారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా పేద విద్యార్థులకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఎక్కువ ఫీజులు లేకుండా అందరికీ అందుబాటులో స్కూల్ ఫీజులను తీసుకుంటున్నట్లు తెలియజేశారు.వివేకానంద స్కూల్ పాఠశాల యజమాన్యం మా పాఠశాల రాఘవేంద్ర కాలనీలో విశాలమైన. స్వంత భవనం,ఆట స్థలము. ఉత్తమ ఉపాధ్యాయులతో విద్య బోధన నర్సరీ నుండి 7వ తరగతి వరకు కో ఎడ్యుకేషన్ ప్రారంభం చేస్తున్నట్లు వివేకానంద ఉన్నత పాఠశాల కరెస్పాండెన్స్ రవిప్రకాష్ తెలియచేశారు.మా పాఠశాల ద్వారా సమాజానికి ఉన్నత ప్రమాణాలు కలిగిన బావి భారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఒక మంచి ప్రణాళికతో ఈ విద్యా సంస్థను స్థాపించడం జరిగిందని తెలియజేశారు.షాద్ నగర్ పట్టణమే కాకుండా నియోజకవర్గం లోనే టాప్ స్కూల్ గా పేరుపొందిన ఠాగూర్ పాఠశాల యాజమాన్యం ఎన్ కె రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మరో అడుగు ముందుకు వేసి స్థాపించబడిన పాఠశాల నే వివేకానంద ఉన్నత పాఠశాల ఠాగూర్ పాఠశాల ఎలాంటి విలువలను కలిగి ఉందో ఆ పాఠశాలకు దీటుగానే ఈ పాఠశాలను




కూడా ముందుకు తీసుకుపోవాలని ఉద్దేశంతో స్థాపించబడింది అని అన్నారు.వసంత పంచమి పర్వదినం సందర్భంగా వివేకానంద ఉన్నత పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు ఈ విద్యా సంవత్సరం నుంచి కో ఎడ్యుకేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు పాఠశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలియచేశారు.వసంత పంచమి సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానము చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ హర్మల్ రవిప్రకాష్ ప్రిన్సిపాల్ సీత లక్ష్మి టీచర్స్ అనూష మహేశ్వరి సత్యంజాలి సాహిన విద్యార్థులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ప్రభుత్వం డిగ్రీ కళాశాల నేతాజీ జయంతి వేడుకలు





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 23:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని, షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పరాక్రమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే విధంగా "సుభాష్ చంద్రబోస్ జీవితం– వివిధ ఘట్టాలు"– అనే అంశంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీ నిర్వహించారు.ఈ సమావేశములో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కమల మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను స్ఫూర్తిగా తీసుకుని మనలో దేశభక్తిని పెంపొందించుకోవాలని తెలియజేశారు.వైస్ ప్రిన్సిపాల్ పాలాది శ్రీనివాసులు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం మితవాదులు, అతివాదులు చేసిన ఉద్యమాలను వివరిస్తూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ చెప్పిన అన్యాయంతో అక్రమంతో రాజీ పడటం పెద్ద నేరం అనే సుభాషితమును గుర్తు చేశారు.ఈ సదస్సులో కళాశాల సాంస్కృతిక శాఖ కన్వీనర్ మరియు ఎన్.ఎస్.ఎస్. ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్.రవి ప్రసాద్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన దేశ భక్తులలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ది ప్రత్యేక స్థానం అన్నారు. కళాశాల ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు డా.పి.సత్యనారాయణ మాట్లాడుతూ, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో నేతాజీ చదువుకున్న విషయాన్ని గుర్తు చేశారు. తెలుగు అధ్యాపకులు కృష్ణవేణి మాట్లాడుతూ, గాంధీజీ అహింసా ధర్మం పాటిస్తే, నేతాజీ యుద్ధనీతిని పాటించారన్నారు. ముఖ్య వక్తగా విచ్చేసిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకర్త కమలాకర్ మాట్లాడుతూ, నేతాజీ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా సైన్యం సిద్ధం చేసిన విషయాన్ని వివరించారు. తాను కూర్చుకున్న సైన్యంతో 1943లోనే అండమాన్ దీవులు పోర్ట్ బ్లెయిర్ లో బ్రిటిష్ వారిపై దాడి చేసి, వారిని పారదోలారన్నారు. నేతాజీ స్ఫూర్తిని అలవర్చుకొని దేశ సేవకు పాటుపడాలన్నారు. సదస్సులో విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు డా.జయ కాగడ, ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు డా.పి.సత్యనారాయణ, తెలుగు అధ్యాపకులు కృష్ణవేణి విద్యార్థుల వక్తృత్వ పోటీకి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దేవయ్య, డా.అనురాధ, సుష్మిత, అరుణ, చామంతి, నాగలింగం, మురళి, ఫిజికల్ డైరెక్టర్ డా.నాదిరా బేగంలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా శక్తితోనే ఆర్థిక సాధికారత

- **మహిళా సాధికారతకు బాటలు**
- **లక్ష్యం.. కోటి మంది కోటీశ్వరులు**
- **నగరంలో విజయ డైరీ పార్లర్‌ను ప్రారంభించిన చల్లా నరసింహారెడ్డి,గుత్తా అమిత్ రెడ్డి**








**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జనవరి23:**

రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుని, స్వయం సమృద్ధి సాధించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం 'ఇందిరా మహిళా శక్తి' పథకానికి శ్రీకారం చుట్టిందని టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి తెలిపారు.శుక్రవారం నగరంలోని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ క్యాంపస్ ఆవరణలో తెలంగాణ డైరీ డెవలప్‌మెంట్ కో–ఆపరేటివ్ ఫెడరేషన్ ద్వారా మంజూరైన 'విజయ తెలంగాణ డైరీ' పార్లర్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి కూడా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కోటి మంది మహిళలను 'కోటీశ్వరులను' చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.మహిళలు కేవలం గృహిణులుగానే కాకుండా విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి అని ఆకాంక్షించారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వారికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తోంది అని ఆయన పేర్కొన్నారు. మహిళలు ఈ పథకాన్ని అందిపుచ్చుకుని ఆర్థికంగా ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజంలో ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోం దని, వారి జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తున్నామని గుత్తా అమిత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.డైరీ రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా అటు విజయ ఉత్పత్తుల విక్రయాలు పెరగడంతో పాటు, ఇటు మహిళా సంఘాలకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- **డ్వాక్రా భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన గ్రామ సర్పంచ్ కుర్వ లలిత మల్లేష్**






**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 23:** మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని గ్రామ సర్పంచ్ కుర్వ లలిత మల్లేష్ అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో ఫరూఖ్ నగర్ మండలం దేవునిపల్లి గ్రామంలో 10 లక్షల నిధులతో గ్రామ మహిళా సంఘాల కోసం నిర్మించనున్న డ్వాక్రా భవనానికి గ్రామ సర్పంచ్ కుర్వ లలిత మల్లేష్ వార్డు సభ్యులు కలిసి శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావడమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఆ దిశగా డ్వాక్రా భవనాల నిర్మాణం కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు.గ్రామ మహిళలు సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు అన్ని వసతులతో ఈ భవనాన్ని నిర్మించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కుర్వ లలిత మల్లేష్ అధ్యక్షతనతో కొనసాగింది.నాణ్యమైన ప్రమాణాలతో త్వరత గతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు.మహిళల ఆర్థిక సామాజిక అభివృద్ధికి డ్వాక్రా సంఘాలు కీలకమని అన్నారు.వారి కార్యకలాపాలకు శాశ్వత వేదిక కల్పించడమే ఈ భవన నిర్మాణ లక్ష్యమని, ఎమ్మెల్యే సహకారంతో ఈ కార్యక్రమం సాకారం కావడం సంతోషకరమని తెలిపారు.డ్వాక్రా భవనం పూర్తయితే మహిళా సంఘాల కార్యకలాపాలకు శాశ్వత వేదిక లభిస్తుందని, గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర మరింత బలపడుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ...ఎమ్మెల్యే కు సీఎం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక మార్పు కోసం మేధావులు కదలాలి

- గుజరాత్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, వద్గం ఎమ్మెల్యే జిగ్నేష్ మేవాని



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి23:** దళిత, గిరిజన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వం కోసం ఎస్సీ మేధావులు ఏకతాటిపైకి వచ్చి పోరాడాలని గుజరాత్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, వద్గం ఎమ్మెల్యే జిగ్నేష్ మేవాని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం అధ్యక్షతన నిర్వహించిన ఎస్సీ మేధావుల సదస్సు'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ పత్తి కుమార్, జిగ్నేష్ మేవానిని శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పత్తి కుమార్ మాట్లాడుతూ.. దేశంలో అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడుతున్న మేవాని రాష్ట్రానికి రావడం మనందరికీ గర్వకారణమని అన్నారు. వారి స్ఫూర్తితో జిల్లాలో ఎస్సీల సంక్షేమానికి మరింత కృషి చేస్తామని తెలిపారు. **రాజ్యాంగ పరిరక్షణ:** రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యావంతులపై ఉందని మేవాని పేర్కొన్నారు. **మేధావుల పాత్ర:** సమాజంలో వస్తున్న మార్పులను గమనిస్తూ, అణగారిన వర్గాలకు దిశానిర్దేశం చేయాలని సూచించారు. **ప్రభుత్వ పథకాలు:** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందుతున్న ఫలాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలువురు ఎస్సీ మేధావులు, సంఘాల నాయకులు,కార్పొరేషన్ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భద్రతే మా ప్రథమ ప్రాధాన్యం

- గణతంత్ర వేడుకల వేళ ఆకాశంలో ఆంక్షలు
- మల్కాజిగిరి డీసీపీ సీహెచ్.శ్రీధర్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), జనవరి23:** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈనెల 26న జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల భద్రత దృష్ట్యా గగనతలంలో డ్రోన్లపై నిషేధం విధిస్తున్నట్లు మల్కాజిగిరి మల్కాజిగిరి డీసీపీ సీహెచ్.శ్రీధర్ తెలిపారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే వేడుకలకు భారీగా ప్రజలు, ప్రముఖులు హాజరవుతారు అని తెలిపారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం లేదా హాని కలగకుండా, భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా డ్రోన్ల ఎగురవేతను నిషేధిస్తున్నాం అని డీసీపీ స్పష్టం చేశారు. బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 ప్రకారం తనకు ఉన్న అధికారాలను ఉపయోగించి ఈ ఆంక్షలు విధిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. **నిషేధిత పరికరాలు మరియు ప్రాంతాలు: పరికరాలు:** ఏ సామర్థ్యం కలిగిన రిమోట్ కంట్రోల్డ్ డ్రోన్లు, పారా-గ్లైడర్లు, రిమోట్ కంట్రోల్డ్ మైక్రో-లైట్ విమానాలను ఎగురవేయకూడదు. **ప్రభావం చూపే స్టేషన్లు:** బేగంపేట, మార్కెట్, మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయి. ఈనెల 26న ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ ఆంక్షలు అమలవుతాయనీ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పోలీసుల ఉత్తర్వులను కాదని ఎవరైనా డ్రోన్లు లేదా ఇతర ఎగిరే పరికరాలను ఉపయోగిస్తే వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని డీసీపీ హెచ్చరించారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి వేడుకలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఆయన కోరారు.

# గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి





**తొలి అక్షరం/కల్లూరు, జనవరి 23:** ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని లింగాల గ్రామ సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారిపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. చింతలపూడి మండలం నుంచి ఖమ్మం వైపు ద్విచక్ర వాహనం (ఏపీ40హెచ్‌టి1365)పై వెళ్తున్న యువకుడు అత్యంత వేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడంతో అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న రైలింగ్‌ను ఢీకొట్టాడు. అనంతరం వాహనం రోడ్డుపై పడిపోవడంతో రైడర్, పిలియన్ రైడర్ ఇద్దరికీ తీవ్ర బహుళ గాయాలయ్యాయి. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కొమ్ము సాయి నివాసం కేఎస్ రామవరం, కమరకుంట గ్రామం, చింతలపూడి మండలంగాగట్టు రాంబాబు నివాసం కేఎస్ రామవరం, కమరకుంట గ్రామం, చింతలపూడి మండలంగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి మృతదేహాల గదికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను పెనుబల్లి ఏరియా హాస్పిటల్ కి తరలించారు. ఈ ప్రమాదంతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. రహదారిపై అధిక వేగంతో వాహనాలు నడపడం ప్రమాదాలకు దారి తీస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రహదారి నిబంధనలు పాటిస్తేనే సురక్షితం

- నిబంధనల అతిక్రమణ ప్రాణాంతకం
- ఫుట్‌పాత్‌ల ఆక్రమణ వద్దు
- ఓయూ సిటీ ట్రాఫిక్ పోలీస్ ఎస్‌హెచ్‌ఓ సిఐ కె.సత్యనారాయణ
- ఓయూ సిటీ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), జనవరి23:** అరైవ్ అలైవ్ ప్రచారంలో భాగంగా జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని ఓయూ సిటీ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మణికేశ్వర్ నగర్ బస్టాప్ సమీపంలో శుక్రవారం భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఓయూ సిటీ ట్రాఫిక్ పోలీస్ ఎస్‌హెచ్‌ఓ సిఐ కె.సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో స్థానిక చిరు వ్యాపారులు, పాదచారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ కె.సత్యనారాయణ మాట్లాడుతూ.. వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. పాదచారులు రోడ్డు దాటేటప్పుడు ఖచ్చితంగా జీబ్రా క్రాసింగ్ నే ఉపయోగించాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారానే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని స్పష్టం చేశారు. చిరు వ్యాపారులు ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేయడం వల్ల ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడటమే కాకుండా, పాదచారుల భద్రతకు ముప్పు వాటిల్లుతోందని పోలీసు అధికారులు హెచ్చరించారు. రోడ్లపై వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సుమారు 50 మంది చిరు వ్యాపారులు, పాదచారులు,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్ విద్యార్థి 35 లక్షల ప్యాకేజీతో క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లలో ఎంపిక



## 439+ మంది కిట్స్ వరంగల్ విద్యార్థులు బహుళజాతి కంపెనీలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లతో ఎంపిక

**తొలి అక్షరం/హన్మకొండ,జనవరి 23:** కిట్స్ వరంగల్ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ డ్రైవ్ ద్వారా బహుళజాతి కంపెనీ వీసా ఇంక్ లో బి.టెక్. మూడవ సంవత్సరం విద్యార్థి సాయి చరణ్ కల్వచెర్ల 35 లక్షల ప్యాకేజీ ఆఫర్‌ను పొందాడు. 2025-2026 విద్యా సంవత్సరం మొదటి సెమిస్టర్‌లో 50 కి పైగా బహుళజాతి అగ్రశ్రేణి ఐటీ మరియు కోర్ ఇంజనీరింగ్ కంపెనీలలో బి.టెక్ విద్యార్థుల క్యాంపస్ ప్లేస్ మెంట్‌లు 439 + మార్కును చేరుకున్నాయని ఫార్మర్ రాజ్యసభ, యం.పి., కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు, చైర్మన్, కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ (కిట్స్) వరంగల్ వారు ఒక ప్రెస్ నోట్ లో తెలిపారు. ఈ ప్రస్తుత సెమిస్టర్ కోసం, ఎల్ టి అయి, అండ్ మైండ్‌ట్రీ, ఒరాకిల్, ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, ౦ ౦జుజ, చబ్బ్, జుజె+జూ, రియల్‌పేజ్, హెక్సావేర్ టెక్నాలజీస్, డెక్సారా, అశోక బిల్డర్స్, నార్తర్న్ టూల్స్, మేధా సర్వోడ్రైవ్స్, టి సి యస్ మరియు ౦జుజఎచీఖాఖీవీజ వంటి ప్రఖ్యాత వీచీజలు ప్రస్తుత చివరి సంవత్సరం బి.టెక్. మరియు యం. టెక్. చదువుతున్న విద్యార్థుల నుండి మొత్తం 439 మంది విద్యార్థులని ఎంపిక చేసుకున్నాయి అని సగర్వంగా తెలిపారు. రాబోయే రోజుల్లో కిట్స్ ప్రాంగణ నియామకాల నిర్వహణకు సాంకేతిక ప్రపంచ దిగ్గజ యమ్. యన్. సి. కంపెనీలు సంసిద్ధత వ్యక్తం అని కోశాధికారి పి. నారాయణ రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు సగర్వంగా హైలైట్ చేశారు. క్యాంపస్ ప్లేస్ మెంట్‌లను నిర్వహించడానికి అనేక కంపెనీలు పైప్‌లైన్‌లో ఉన్నాయి. ప్రస్తుత బి.టెక్. చివరి సంవత్సరం విద్యార్థులు ఇంటర్వ్యూలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. అధిక సి టిసి తో ప్లేస్‌మెంట్‌లను పొందడానికి స్థిరమైన అభ్యాసం మరియు వారి అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడం చాలా ముఖ్యం అని తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్‌డబ్ల్యు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లవేళలా తమ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని నెమరు వేసుకుంటూ ఉద్యోగ సముపార్జనలో నిమగ్నము కావాలని కోరారు. సాఫ్ట్వేర్ కంపెనీ వారు వ్రాత పరీక్ష, టెక్నికల్ రౌండ్, ఇంటర్వ్యూ రౌండ్ లను విజయవంతంగా 3 దశలలో నిర్వహించారు. ప్రస్తుత బి.టెక్. చివరి సంవత్సరం 2025-2026 బ్యాచ్ కి చెందిన సి ఈ, యంఈ, సి యస్ యం, సి యస్ ఈ, సి యస్ యన్, సి యస్ ఓ, ఐ టి, ఈ సి ఈ, ఈ సి ఐ ఈఈఈ వంటి 10 బ్రాంచ్ ల 439+ మంది విద్యార్థినీ విద్యార్థులు ఎంపిక అయ్యారు అని తెలిపారు. ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ (సి- ఐ స్క్వేర్ అర్ ఈ) కార్యకలాపాలపై దృష్టి సారించే పాఠ్యాంశాల ఆధారంగా బోధన అందించడం, ఇది నిరంతరం తాజా సాంకేతిక సాధనాలతో సమలేఖనం చేయబడిందని కూడా ఆయన హైలైట్ చేశారు. కిట్స్ కళాశాల యాజమాన్యం సభ్యులు, ఫార్మర్ రాజ్యసభ, యం.పి, కిట్స్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంతా రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి, కిట్స్ కళాశాల అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే, వి. సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం కోమ కోమల్ రెడ్డి, డీన్ ట్రైనింగ్ & ప్లేస్ మెంట్స్ ప్రొఫెసర్ వై. పురందర్, టి.పి.ఓ. డా. టి. చంద్రబాయి, కార్పొరేట్ రిలేషన్స్ మేనేజర్ ఇ. కిరణ్ కుమార్, వివిధ విభాగాల డీన్స్, విభాగాదిపతులు మరియు కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ పి. ఆర్.ఓ. డా.డి. ప్రభాకరా చారి, ఆప్టిట్యూడ్ ట్రైనర్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్లు, జి. ధనుష్, డి శరత్, పి. సింధూర, పి. అరుణ కుమారి వివిధ విభాగాల హెడ్‌లు, అందరు డీన్‌లు, పలువురు బోధన, బోధనేతర సిబ్బంది ఎంపికైన 439 విద్యార్థుల కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# పనిదినాల పెంపుదలే లక్ష్యంగా 'వి.బి.జి రాంజీ' చట్టం: కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి

**తొలి అక్షరం/మంచిర్యాల,జనవరి23:** ఉపాధి హామీ కూలీల సంక్షేమం కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన మార్పులు చేపట్టిందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన 'వి.బి.జి రాంజీ' వర్క్ షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ పనిదినాలను 100 నుండి 125 రోజులకు పెంచడమే లక్ష్యంగా కేంద్రం బడ్జెట్‌ను రూ. 86 వేల కోట్ల నుండి రూ. 1.5 లక్షల కోట్లకు పెంచిందన్నారు. కొత్తగా తెచ్చిన వి.బి.జి రాంజీ చట్టం ద్వారా అర్హులైన ప్రతి పేదవానికి 125 రోజుల పని కల్పించాలని, లేనిపక్షంలో ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కేవలం చట్టంలో 'రాముడి' పేరు ఉందనే అక్కసుతోనే కాంగ్రెస్ పార్టీ దీనిపై అసత్య ప్రచారాలు చేస్తోందని ఆయన విమర్శించారు. యూపీఏ పదేళ్ల పాలనలో రూ. 1.80 లక్షల కోట్లు కేటాయిస్తే, మోదీ ప్రభుత్వం గత పదేళ్లలో రూ. 8 లక్షల కోట్లు కేటాయించి గ్రామాల అభివృద్ధికి బాటలు వేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గోపతి రాజయ్య, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

